# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 30, మార్చి 2023 | 16 పేజీలు





# భక్తాద్రి



భద్రాచలం, ప్రభాతవార్త: దక్షిణఅయోధ్యగా పిలువబడే భద్రాచల దివ్యక్షేత్రంలో తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు శ్రీసీతారాముల కళ్యాణాన్ని అర్చకులు శాస్త్రసోక్తంగా నిర్వహించనున్నారు. నేడు నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవంలో భాగంగా తెల్లవారుజామున 2గంటలకు స్వామి వారి ఆలయం తెరిచి 2.30 నిమిషాల వరకు సుప్రభాత సేవ, 3 గంటలకు అభిషేకములు నిర్వహించి, 6 గంటలకు తిరువారాధన, సేవాకాలం నిర్వహించి తీర్థగోష్టి సమర్పిస్తారు. 7 గంటలకు శ్రీరామయణ క్రతువు -హవనములు నిర్వహిస్తారు.

- భద్రాద్రికి పోటెత్తిన భక్తజనం ..
- నేడు జానకిరాముల కళ్యాణం
- రేపు స్వామి వారి పుష్కర మహాపట్టాభిషేకం
- రామనామస్మరణతో మారుమ్రోగుతున్న భద్రాద్రి దివ్యక్షేత్రం
- నేడు అభిజిత్ లఘ్నంలో 12 గంటలకు జరగనున్న రామయ్య కళ్యాణం
- ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- రేపు జరిగే పట్టాభిషేకానికి హాజరుకానున్న గవర్నర్

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఖమ్మం, ప్రభాతవార్త: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి అరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, విదాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.




# భక్తాద్రి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉదయం 8 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి 9.30 గంటల వరకు ఉత్సవమూర్తులకు అలంకరిస్తారు. అనంతరం భాజాబజంత్రీలతో ,మేళతాళాలతో భక్తుల కోలాహలం నడుమ భారీ ఊరేగింపుకు మిథిలా స్టేడియంకు బయలుదేరుతారు. 10 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంటల వరకు శ్రీస్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని మిథిలా స్టేడియంలో ఏకశిలమండలంలో నిర్వహించబడును. భద్రాద్రిలో స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించడానికి ప్రతీ సంవత్సరం మనదేశం నుండే కాకుండా విదేశాల నుండి సైతం భక్తులు భద్రాద్రికి తరలివస్తుంటారు. ఇప్పటికే భద్రాద్రి రామయ్య కళ్యాణాన్ని వీక్షించడానికి ఇతర ప్రాంతాల నుండి ఆశేష భక్తజనం భద్రాద్రి చేరుకున్నారు.

**కళ్యాణానికి సర్వం సిద్ధం ..**

నేడు జరగబోయే జగధభిరాముని కళ్యాణం, రేపు జరిగే పుష్కరమహాపట్టాభిషేకమునకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా కళ్యాణానికి విచ్చేయు భక్తులకు ఎండలను దృష్టిలో పెట్టుకుని భద్రాచలం బ్రిడ్జి నుంచి స్వామి వారి ఆలయం వరకు చలువపందిళ్లను ఏర్పాటు చేసి రోడ్లపై మ్యాట్‌లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా బస్టాండ్ నుండి కళ్యాణ ప్రాంగణం వరకు రోడ్డు పొడవునా మంచినీటి వసతి, మజ్జిగ ప్యాకెట్లు, సమాచార కేంద్రాలు, అత్యవసర వైద్యశిభిరాలు, అందుబాటులో అంబులెన్స్‌లు, అగ్నిమాపక శకటాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్వచ్ఛంద సేవా సంఘాలు, వ్యాపార సంఘాలు ఉచిత భోజన, ప్రసాదాలు, పానకాలు, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేసి మానవత్వం చాటుకుంటున్నారు. దేవస్థాన అధికారులు 70 కేంద్రాలలో ఉచిత తలంబ్రాల పంపిణీ, 19 చోట్ల ప్రసాదాల కౌంటర్‌లు ఏర్పాటు చేశారు. భారీ బందోబస్తు నడుమ భక్తులకు ఆహ్లాదకర వాతావరణంలో తిలకించే విధంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులు తెలియజేశారు. అదేవిధంగా మిథిలా స్టేడియంలో ప్రత్యక్షంగా 25వేలమంది భక్తులను శ్రీస్వామి వారి కళ్యాణం వీక్షించేవిధంగా 26 ప్రత్యేక సెక్టార్‌లను ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి సెక్టార్‌కు ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. సెక్టారులలో ఎల్.ఈ.డీ స్క్రీన్‌లు, ప్రొజెక్టర్‌లు ద్వారా భక్తుల సౌకర్యార్థం సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేటట్లు, అదేవిధంగా టెలివిజన్ ద్వారా లక్షలాది మంది ప్రత్యక్షంగా వీక్షించేలా ప్రత్యక్షప్రసారాలను ఏర్పాట్లు చేశారు. నేడు జరిగే స్వామి వారి కళ్యాణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రామయ్యకు, సీతమ్మవారికి ముత్యాలతలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. శ్రీస్వామి వారి కళ్యాణం తిలకించడానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎస్పీ డా. వినీత్.జీ, ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఐటిడిఏ పివో గౌతమ్‌పోట్రు పాల్గొననున్నారు. కాగా ఈ తిరు కళ్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. అయితే ఇప్పటికే శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణమహోత్సవానికి భద్రాచలం పట్టణంతో పాటు, ఆలయ ప్రాంగణాన్ని స్వాగత తోరణాలతో, విద్యుత్ కాంతులతో అంగరంగవైభవంగా అలంకరించారు. ఇప్పటికే శ్రీసీతారామచంద్రస్వాముల కళ్యాణాన్ని వీక్షించడానికి అనేక మంది భక్తజనం భద్రాద్రి చేరుకున్నారు. ఎటు చూసినా జై శ్రీరామ జై శ్రీరామ అనే నామజపంతో భక్తజన సందోహంతో భద్రాద్రి పులకరించింది. దీంతో పోలీసు శాఖ భారీ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తూ భద్రాచలం బ్రిడ్జి సెంటర్, ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్, జూనియర్ కళాశాల మైదానం, కూనవరం రోడ్డు నందు పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేసి శ్రీరామనవమికి విచ్చేయు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మూడెంచల భద్రతను ఏర్పాటు చేశారు.





**రేపు జరిగే పట్టాభిషేకానికి హాజరుకానున్న గవర్నర్**

శుక్రవారం శ్రీసీతారామచంద్రస్వామి వారి పుష్కరమహాపట్టాభిషేక మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సైసౌందరరాజన్ హాజరుకానున్నారు. శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలలో భాగమైన 31వ తారీఖున జరిగే పుష్కర మహాపట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొననున్నారు. గవర్నర్ గురువారం అర్ధరాత్రి 11 గంటలకు రాజ్‌భవన్ నుండి బయలుదేరి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. 11.30 నిమిషాలకు సికింద్రాబాద్ నుండి రైలు మార్గం ద్వారా శుక్రవారం తెల్లవారు జాము 4.15 నిమిషాలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గం ద్వారా 4.50 నిమిషాలకు సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ కర్మాగారం అతిధినివాసానికి చేరుకుంటారు. ఉదయం 9.30 నిమిషాలకు అక్కడి నుండి బయలు దేరి 9.55 నిమిషాలకు స్వామి వారిని దర్శించుకుంటారు. 10 గంటల నుండి మధ్యాహ్నాం 12.30 నిమిషాల వరకు పుష్కర మహాపట్టాభిషేకములో పాల్గొంటారు. అనంతరం ఐటీసీ అతిధి గృహానికి చేరుకుని భోజనం పూర్తి అయిన పిదప మధ్యాహ్నాం 3 గంటలకు ఐటీసీ అతిధిగృహాం నుండి దుమ్ముగూడెం మండలం పర్ణశాల దేవాలయానికి చేరుకుంటారు. సాయంత్రం 5 గంటలకు తిరిగి ఐటీసీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని అనంతరం 9.45 నిమిషాలకు తిరుగు ప్రయాణంలో భాగంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు చేరుకుని రాజ్‌భవన్‌కు తిరుగు పయనమవుతారు.

**కన్నులపండువగా ఎదుర్కోలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీస్వామి వారికి ఎదుర్కోలు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం నిత్యవిధి పూర్తి చేసుకుని యాగశాలలో ఛతుస్థానార్చన, ఉత్సవాంగహోమము, నిత్యపూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం నిత్యవిది అయినాక యాగశాలలో కార్యక్రమములు, హవనము ముగించుకుని శ్రీరామచంద్రమూర్తి వారిని గరుడవాహన రూడునిగా అలంకరించి సన్నాహమండపము వద్దకు చేర్చి సీతారాములను ఎదురెదురుగా వేంచేపు చేసి అచట ఎదుర్కోలు సన్నాహాన్ని నిర్వహించారు. స్వామి వారి తరుపున ఒకరు, అమ్మవారి తరుపున మరొకరు సీతారాముల వైభవాన్ని సంభాషణ రూపంగా సకలభక్త మనోరంజకముగా నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రులకు పట్టువస్త్ర సమర్పణ, సుగంధ ద్రవ్య సమర్పణ జరిపి మంగళనీరాజనం సమర్పించారు.





## ముల్కనూర్ మహిళా డైరీ దేశానికే ఆదర్శం

### డైరీల అభివృద్ధికి కేంద్రం 15కోట్ల నిధులు విడుదల

### పాల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది

### జాతీయ పాడి పరిశ్రమ అబివృద్ధి చైర్మన్ మీన్‌షా



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 29:**

ముల్కనూర్ మహిళా డైరీ దేశానికే ఆదర్శం అని జాతీయ పాడి పరిశ్రమ అబివృద్ధి చైర్మన్ మీన్‌షా అన్నారు. బుధవారం ముల్కనూర్ మహిళా డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనుశ్రీ, ఆద్వర్యంలో గడ్డి జాతి ఉత్పత్తుల పంపిణీ దారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా జాతీయ పాడి పరిశ్రమ అబివృద్ధి చైర్మన్ మీన్‌షా, దక్షిణ బారతదేశ పాడిపరిశ్రమల అభివృద్ధి కోఆర్డినేటర్ రాజీవ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 300 సహాకార డైరీలు నెలకొన్నాయని ఈ డైరీలకు కేంద్ర ప్రభుత్వం ఎన్‌డిడి ద్వారా పదివేల కోట్లతో సహాకారాన్ని అందిస్తుందని తెలిపారు. ముల్కనూర్ మహిళా డైరీ సావకేతికంగా ఆర్దికంగా అభివృద్ధి చెందడం కోసం కోటి రూపాయలు మంజూరు చేయగా 57లక్షలు సబ్సిడీ డైరీకి లభిస్తుందని అన్నారు. ప్రంపంచంలోనే భారతదేశం పాల ఉత్పత్తి 220 మెట్రిక్ మిలియన్ లీటర్ల ఉత్పత్తితో మొదటి స్థానంలో ఉండగా అమెరికా రెండవ స్థానంలో ఉందని తెలిపారు. పాల ఉత్పత్తి దారులకు ఖర్చులు తగ్గించడానికి పోషక విలువలు కలిగిని పశు గ్రాసం అందించడం కోసం గడ్డి జాతి విత్తనాలను ముల్కనూర్ మహిళా డైరీ ఆద్వర్యంలో 500 ఎకరాలకు విత్తనాలు పంపిణీ చేసి భవిష్యత్తులో 5వేల ఎకరాలకు పెంచే అవకాశానికి సహాకారం అందిస్థామని అన్నారు. పాడి పశువలు ఆరోగ్యం పెంచేందుకు వ్యాధుల నివారణకు వ్యాక్సిన్ పశుగ్రాసం పెంచే విధానం వాటిని కత్తిరించే యంత్రాలను పాల ఉత్పత్తి దారుల అభివృద్ధి జాతీయ పాడి పరిశ్రమ శాఖ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ మహిళా డైరీ మెనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి, తెలంగాణ కోఆర్డినేటర్ మహేష్ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్



**ఎల్కతుర్తి ప్రభాతార్త మార్చి 29:**

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని మండల అధ్యక్షులు ధన్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు సాతూరి కిష్టయ్య ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు భాద్యతతో విధులు నిర్వహించాలని ప్రజలకు ప్రభుత్వాలకు వారదిగా నిలవాలని అన్నారు. తెలంగాణ ఉధ్యమంలో జర్నలిస్టులు ప్రత్యేక పాత్ర పోషించారని వారి హక్కులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కార్యచరణ ప్రతిపాదించామని స్థానిక తాహాశీల్దార్ దృష్టిలో ఉందని త్వరలో కార్యరూపన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిచైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్, ఎంపిపి మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగడ నగేశ్, సింగిల్ విండో చైర్మన్ రవిందర్ గౌడ్, రైతు బంధు సమితి మండల కొఆర్డినేటర్ రవిందర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు గొల్లె మహెందర్, రైల్వే బోర్డు మెంబర్ వెల్తూరు స్వామి, స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, ఎంపిటిసి కడారి రాజు, స్థానిక తహాశీల్దార్ గుజ్జల రవిందర్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై పరమేశ్, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, ఎంపిడివో తూర్పాటి సునీత, రాష్ట్ర టియుడబ్ల్యూజె కౌన్సిల్ మెంబర్ నల్లాల బుచ్చిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు దేవెందర్ రెడ్డి, శేషగిరి రవిందర్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో బహిరంగ సజీవ శిలువమార్గం

## జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలి

కామేపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త): కామేపల్లి ఆర్‌సిఎం చర్చి సంఘస్తుల ఆధ్వర్యంలో కారేపల్లి విచారణ గురువులు రెవ.రెండ్ కనవర్తి ప్రకాష్ నేతృత్వంలో బుధవారం నిర్వహించిన జీసస్ బహిరంగ సజీవ శిలువమార్గం కార్యక్రమం విజయవంతం అయింది. మానవాళి పాప విమోచనకై జీసస్ తన





33వ యేట శిలువపై సజీవ మరణంను పొందడంను, గుడ్ ఫ్రైడే రాకను పురస్కరించుకుని అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నీళ్ల పర్యంతంతో 12 స్థావరాల మీదుగా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహిస్తూ శిలువ మార్గంను నిర్వహించడం జరిగింది. విచారణ గురువులు ప్రకాష్ తన భుజంపై జీసస్ వేషధారణతో మందుబెండలో శిలువను మోయడం జరిగింది. తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం శిలుమార్గంను ఆరంభించడం జరిగింది. శిలువమార్గంలో క్రైస్తవ సోదరులు విరివిగా ఉపవాసాలతో భాగస్వాములు కావడం జరిగింది. జీసస్ మానవాలి పాప విమోచనకై సజీవ మరణం పొందినందున ఆయన సందేశానికి అనుగుణంగా జీవించి పరలోక రాజ్యంను పొందాలని ఫాదర్ ప్రకాష్ ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఉదయం 11గంటలకు ఆరంభమైన ఈ యాత్ర మధ్యాహ్నం 2.30గంటలకు విచార వదనల మధ్య ముగియడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభద్రం, శీలపాక శేషయ్య, శీలపాక మహేష్, మార్కపూడి రాంబాబు, చిప్పలపల్లి మార్కు, బుట్టి గోపి, బుట్టి ప్రభాకర్, మాగంటి నాగమణి, చిప్పలపల్లి మంగతాయి, కురం రాంబాయి. దొడ్డిగర్ల ఆరోగ్యం, మేదర లక్ష్మీ, చిలుముల ఉపేంద్రమ్మ, శీలపాక



మాధవి, శీలపాక సునీత, ప్రనూష, ఇలవరపు నిరీష, మార్కపూడి కుమారి, కనకం ప్రియాంక, చిప్పలపల్లి ఐలమ్మ, చిప్పలపల్లి నాగలక్ష్మీ, శీలపాక అచ్చమ్మ, కురవమ్మ, సైదమ్మ, మాగంటి భిక్షం, చిప్పలపల్లి సింగు తదితరులు పాల్గొన్నారు.

# 2న ఎంఆర్ గార్డెన్‌లో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

సత్తుపల్లి, మార్చి 29, (ప్రభాతవార్త): బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం వచ్చే నెల 2వ తేదీన మండల పరిధిలోని గంగారం ఎంఆర్. గార్డెన్‌లో నిర్వహించతలపెట్టిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాస రావు, మాజీ ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావులు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2వ తేదీన జరిగే ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని 11 గ్రామ పంచాయతీలు కాకర్లపల్లి, రుద్రాక్షిపల్లి, బుగ్గపాడు, రేగళ్లపాడు, రామానగరం, గంగారం, రామగోవిందాపురం, బేతుపల్లి, తాళ్లమడ, పాకలగడెం, బేతాలకుంట గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 2వ తేదీన ఉదయం



9.గంటలకు జరిగే ఈ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్య సభ సభ్యులు, బండి పార్థసారథిరెడ్డి, ఒద్దరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాత మధు, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పంచాయతీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యర్తలు పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మాజీ ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావులు పిలుపునిచ్చారు. కోరారు ఈ కార్యక్రమంలో వేంసూరు మండల పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మోదుగు పుల్లారావు, జెడ్పిటిసి రామారావు, కల్లూరుగూడెం ఎంపిటిసి బండి శ్రీనివాసరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలో రికార్డు సృష్టించిన "జేవీఆర్ ఓసీ"

## 100 లక్షల టన్నులు టార్గెట్ పూర్తి చేసిన జేవీఆర్ ఓసీ :సింగరేణి జిఎం రమేష్

సత్తుపల్లి, మార్చి 29, (ప్రభాతవార్త): సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనికి సంస్థ నిర్దేశించిన టార్గెట్ 100 లక్షల టన్నులబొగ్గును నూటికి నూరు శాతం సాధించి సత్తుపల్లి జేవీఆర్ ఓసి సింగరేణి చరిత్రలో రికార్డు సృష్టించిందని కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ తెలిపారు. జిఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రభాతవార్త కలువగా 2022 -2023 ఆర్ధిక సంవత్సరంలో జేవీఆర్ ఓసీకి 100 లక్షల టన్నుల బొగ్గు టార్గెట్ ఇవ్వడం జరిగింది. ఈ టార్గెట్‌ను జేవీఆర్ ఓసీ సకాలంలో నూటికి నూరుశాతం పూర్తి చేసి సింగరేణి చరిత్రలో ఈ ఓసీ మొదటి స్థానంలో నిలిచిందని జిఎం అన్నారు. అదే విధంగా జేవీఆర్ ఓసీ నుంచి కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సిహెచ్‌పి) ప్రారంభించిన దగ్గరి నుంచి ఇప్పటి వరకు 75 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందని జిఎం రమేష్ చెప్పారు. గత ఏడాది జూలై నుంచి ఈ ఏడాది మార్చి 29 వరకు రైలు ద్వారా రోజుకు 32 వేల టన్నుల బొగ్గు 8 రేకుల ద్వారా ఇప్పటి వరకు 75 లక్షల టన్నుల బొగ్గును తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు నేరుగా రైలు ద్వారా బొగ్గు రవాణా చేయడం జరుగుతుందని జిఎం చెప్పారు. జేవీఆర్, కిష్టారం ఓసీలలో ఉత్పత్తయ్యే బొగ్గును గతంలో ప్రతి రోజు 600 లారీలతో రోడ్డు మార్గం ద్వారా రవాణా అయ్యేదని, దీని వల్ల గ్రామాలలో దుమ్ము, దూలిపొల్యూషన్‌వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగేదని, ఇప్పుడు రైలు మార్గం వచ్చిన తరువాత600 లారీలను నిలుపుదల చేయడం జరిగిందని, దీని వల్ల పొల్యూషన్ కూడా కంట్రోల్ అయ్యిందని జిఎం చెప్పారు. కిష్టారం ఓపెన్ కాస్టు గనికి 2022 -23 సంవత్సరానికి కేటాయించిన 20 లక్షల టన్నుల బొగ్గు టార్గెట్‌కు గాను ఇప్పటి వరకు 19 లక్షల 90 వేలటన్నుల బొగ్గు వచ్చిందని మిగతా 10 వేల టన్నులు రెండు రోజులలో వస్తుందని, ఈఓసీ కూడా టార్గెట్ పూర్తవుతుందని జిఎం తెలిపారు. కిష్టారం ఓసీలో బాంబ్ బ్లాస్టింగ్ శబ్దాన్ని నివారించేందుకు రాక్ బ్రేకర్ మిషన్‌ను డిసెంబర్ నుంచి అందుబాటులోకి తెచ్చి



ఏరియా పొల్యూషన్ కాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జేవీఆర్ ఓసీలో నూటికి నూరుశాతం బొగ్గు టార్గెట్‌ను పూర్తి చేసి తెలంగాణాలోని సింగరేణి చరిత్రలో రికార్డు సృష్టించిన గనిగా జేవీఆర్ ఓసి మొట్టమొదటి గనిగా పేరు దక్కించుకుంది. సింగరేణిలో అధికారులు, కార్మికులు, సిబ్బంది ఐక్యమత్యంగా కలిసి టార్గెట్ లక్ష్యానికి కృషి చేసిన పీవో వెంకటాచారి, మేనేజర్ బంగారు శ్రీనివాస్, నర్సింహారావు, లక్ష్మణమూర్తిలకు జిఎం రమేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిఎం వెంట ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, ఏజిఎం సివిల్ సూర్యనారాయణ, ఎస్ఇ మధీనా పాషాలు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సత్తుపల్లి, మార్చి 29, (ప్రభాతవార్త): తెలుగుదేశం 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలో గ్రామగ్రామాన బుధవారం దేశం జెండాలు ఆవిష్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని తాళ్లమడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడి నుంచి టీడీపీ నాయకులు శ్యామ్ సుధాకర్, పోట్రు వెంకట రామారావు, బుద్దా వెంకటేశ్వరరావు, బొంతు భాస్కర్‌రావు, టి. రాంబాబులు ఆధ్వర్యంలో మోటార్ సైకిళ్ల ర్యాలీతో సత్తుపల్లి వరకు ర్యాలీగా వచ్చి ప్రధాన రహదారి పక్కన ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా పరిపాలన అందించిన కాలంలో పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఎన్టీ రామారావు రాష్ట్ర, దేశ, విదేశాలలో సైతం పేరు ప్రఖ్యాతలు పొందారని శ్యామ్ సుధాకర్, పోట్రు వెంకట రామారావు, బుద్దా వెంకటేశ్వరరావు, బొంతు భాస్కర్‌రావు, టి. రాంబాబు లు అన్నారు. ఈ కార్యక్రమంలో పోట్రు సరస్వతి, వినుకొండ రమేష్, దొడ్డా సత్యం, రాము, కనకపూడి నాగార్జున, తడికమళ్ల బాలకృష్ణ , రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో ఇంగ్లీష్ ఫెయిర్

వైరా, మార్చి 29, (ప్రభాతవార్త):



వైరా వాణి వివేకానంద విద్యాలయంలో సిఎఫ్ఎల్ స్పోకెన్ ఇంగ్లీష్‌లో భాగంగా సిఎఫ్ఎల్ హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ వారు నిర్వహించిన ఇంగ్లీష్ ఎయిర్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులంతా వాణి ఎయిర్వేస్, ఫుడ్‌ఫెస్ట్, స్కిట్, బోర్డింగ్ పాస్, సూసకల్ ఎఫ్ఎం, షార్ట్ ఫిలిం, డిస్నీ బోర్డు, బ్లైండ్ ఫోల్డ్ మెమరైజింగ్ యాక్ట్, డిక్షనరీ, ఇలా రకరకాల ఆక్టివిటీస్ నిర్వహించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, స్కూల్ పేరెంట్స్‌ను అలరించారు. విద్యార్థులంతా తమ తమ యాక్టివిటీస్‌లో భాగంగా రకరకాల కోడింగ్ డ్రస్సులతో రకరకాల ఫుడ్స్‌తోయాక్టివిటీస్‌ను నిర్వహించారు. ప్రతి ఆక్టివిటీస్‌ను అద్భుతంగా ఇంగ్లీష్‌లో వివరిస్తూ పాఠశాల తల్లిదండ్రులందరిని ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ వాణి, సిఎఫ్ఎల్ స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్స్ జేదాను లక్ష్మీచంద్ర, స్వాతి, పాఠశాల కన్వీనర్ గుంజపల్లి జనార్దన్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



వైరా, మార్చి 29, (ప్రభాతవార్త): స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వైరా నందు 2023 పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడమైంది. విద్యార్థులు బాల్యదశ నుండి క్రమశిక్షణతో చదువుతూ మంచి విలువలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తమవంతు తోడ్పడాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో డాన్స్‌లు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీచర్‌లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పేరెంట్స్, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# డా.తెల్లంపై అవాక్కులు చవాక్కులు చేస్తే సహించం




*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల పొంగులేటి తెల్లం క్యాంపు కార్యాలయంలో బుధవారం మండల బాధ్యులు రత్నం రమాకాంత్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రత్నం రమాకాంత్ మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు రెండుగా చీలిపోయి మా నాయకుడు అయిన డా.తెల్లం వెంకట్రావు మీద అవాక్కులు, చవాక్కులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసే స్థితిలో కూడా లేని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. భద్రాచలం అభివృద్ధి చేసింది రాష్ట్ర ప్రభుత్వ నిధులు నుండి కాదని, కేవలం పంచాయతీ నిధుల నుండి మాత్రమే అబివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా బోంబోతుల రాజీవ్ మాట్లాడుతూ .. భద్రాచలం ఎమ్మెల్యే టిక్కెట్ సీపీయం వారికి కేటాయిస్తున్నారని , దీనిపై మేము ఎటువంటి ఆరోపణలు చేయలేదని, దాని వలన బీఆర్ఎస్ పార్టీకు నష్టం తప్ప మాకు గాని, మా నాయకుడికి గాని, భద్రాచలంఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు ఎటువంటి నష్టం జరగదని, మా అభ్యర్థి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. నేడు భద్రాచలానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు విడుదల చేసిందంటే దానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలే కారణమని అన్నారు. మండల నాయకులు ఎం.డీ.నవాబ్ మాట్లాడుతూ .. గత రెండు క్రితం రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇంచార్జ్ ఉన్న డా.తెల్లం వెంకట్రావు అనారోగ్య పాలు అయితే కనీసం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పరామర్శించడానికి కూడా రాలేదని, అలాగే ఆయన యొక్క పదవిని వేరే వాళ్ళకు కేటాయించడానికి డా.తెల్లం వెంకట్రావును పొమ్మన లేక కుంపటి పెట్టి బయటకు పంపడం జరిగిందని అన్నారు. చుక్కా సుధాకర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం నుండి గడిచిన 5 సంవత్సరాలలో రామాలయానికి ఎటువంటి నిధులు ఇవ్వలేదని, దాతల సహకారంతోనే రాముల వారికి బంగారంతో, కాపర్‌తో వాహనాలు తయారు చేయడం, అందజేయడం జరుగుతుందని, ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు రత్నం రజనీకాంత్, మండల యూత్ గాడి విజయ్, ఆకుల వెంకట్, గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, బండారు అజయ్, భాను, మండల మహిళా నాయకురాలు జాస్తి గంగా భారతి, పిట్టల లక్ష్మీకాంతం, మాజీ ఎంపీటీసీ కొర్సా జ్యోతి, పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది వసతి సౌకార్యలపై పెదవి విరుపు

### -అవగాహన రాహిత్యమే కారణమంటున్న సీనియర్ అధికారులు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

జగధభిరాముడి కళ్యాణ మహోత్సవం, పుష్కర మహాపట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణ సందర్భంగా మూడంచల భద్రత కల్పించే నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 2 వేల మంది పోలీసు శాఖ సిబ్బందికి భద్రాచలంలో విధులు నిర్వహించాల్సిందిగా ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 28,29 తేదీలలో విధులు కేటాయించిన పోలీసు సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి భద్రాచలం చేరుకుని స్థానిక పోలీసు స్టేషన్‌లో రిపోర్ట్ చేశారు. అయితే ఇంత భారీ స్థాయిలో వచ్చిన సిబ్బందికి వసతి సౌకర్యం కల్పించడంలో గతంలో పనిచేసిన అధికారుల సూచనలు పరిగణలోకి తీసుకోకపోవడంతో విధులు నిర్వహించే రామాలయం ప్రాంతం నుండి సుమారు కిలో మీటర్‌పై బడి ఉన్న ఫంక్షన్ హాల్‌లో వసతి సౌకర్యం కల్పించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పోలీసు సిబ్బంది (మెన్స్) భోజనం కొరకు స్థానిక పోలీసు స్టేషన్‌కు రావడం అక్కడ నుండి వసతి ఏర్పాటు చేసిన ఫంక్షన్ హాలుకు చేరుకోవడానికి సమయం తీసుకోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో రామాలయం, స్థానిక పోలీసు స్టేషన్‌కు పరిసర ప్రాంతాలలో వసతి కల్పించడం ద్వారా ఇటు భోజనాలకు గాని, విధులకు హాజరవ్వడానికి గాని సౌకర్యంగా ఉండేది. నేడు వసతిని పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేయడం వల్ల సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, రాకపోకలకు ఆటోలకు భారీ స్థాయిలో ఖర్చు పెట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత స్థాయి సిబ్బందికి రామాలయ పరిసర ప్రాంతాలలోను లాడ్జీల్లో ప్రత్యేక గదుల్లో వసతి సదుపాయాలు కల్పించడం, సిబ్బందిని వేరు చేసి చూడడంపై అనేకమంది సిబ్బంది పెదవి విరుస్తున్నారు.

## పర్ణశాలలో చిరుధాన్యాల పోషకాహారంపై అవగాహన

### -గర్భిణీలకు సీమంతాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంతంలో దుమ్ముగూడెం ఐసీడీఎస్ సీడీపీవో సలోమీ ఆధ్వర్యంలో చిరుధాన్యాల పోషకాహారంపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, అన్నప్రసన్న వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఐసీడీఎస్ పీడీ లెనినా ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల వలన కలిగే లభాలను గర్భిణీలకు, తల్లులకు వివరించారు. పర్ణశాల సెకార్టర్ పరిధిలో ఉన్న గర్భిణీలు, బాలింతలు, ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చిన ఏలూరు, కైకలూరు ప్రాంతాలకు చెందిన యాత్రికులకు సీమంతాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, సూపర్‌వైజర్‌లు చంద్రకళ, జీ. ధనలక్ష్మి, సహాన సుల్తానా, సావిత్రి, మణి, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవ చేయడం అదృష్టం : డా.ఉదయ్

### -లక్ష్మీనగరంలో విజయవంతమైన ఉచిత వైద్యశిభిరం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



పుట్టిన ప్రాంతానికి, ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ ఉదయ్ అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో భద్రాచలం పట్టణానికి చెందిన ఉదయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ శిభిరం ప్రారంభం సందర్భంగా డాక్టర్ ఉదయ్ మాట్లాడుతూ .. ప్రతి గురువారం ఉదయ్ హాస్పిటల్‌లో ఉచితంగా ఎటువంటి ఓపీ ఫీజు తీసుకోకుండా ఓపీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా వైద్యశిభిరాలు నిర్వహించి తమ వంతు సహాయ సహాకారాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వైద్యశిభిరంలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన రోగులకు రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండెకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా ఈసీజీ పరీక్ష నిర్వహించారు. దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో ఉచిత వైద్యశిభిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యసేవలందిస్తున్న ఉదయ్ హాస్పిటల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఏజెన్సీలో ఇటువంటి ఉచిత వైద్యశిభిరాల నిర్వహణకు తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరియం రాజమ్మ, కణితి రాముడు, తదితరులు పాల్గొన్నారు.



## 6వ తరగతి విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

2023-24 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో 6,7,8,9వ తరగతిలలో మిగిలి ఉన్న బ్యాక్లాగ్ ఖాళీలలో ఇంగ్లీష్ మీడియం నందు సిబిఎస్ ఈ సిలబస్‌లో ప్రవేశం పొందుటకు గాను బాల బాలికల నుండి ఈనెల 27 నుండి వచ్చేనెల 20వ తేదీ వరకు అంతర్జాలం(ఆన్లైన్) ద్వారా దరఖాస్తులు కోరబడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఏడు పాఠశాలలు, గండుగులపల్లి, పాల్వంచ, గుండాల, టేకులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, సింగరేణి, ఖమ్మం జిల్లాలో ఒక పాఠశాల నడపబడుతున్నదని, ఈ పాఠశాలల్లో ప్రవేశం పొందగోరు బాల, బాలికలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 07మే 2023 ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని ఆయన అన్నారు. ఈ పాఠశాలల్లో ప్రవేశం పొందగోరు వారు కావలసిన పూర్తి సమాచారం కొరకు ఏదైనా గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయములను గాని సంప్రదించాలని, గిరిజన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి గురుకులం డేవిడ్ రాజ్ అన్నారు. ఈ పాఠశాలల్లో ప్రవేశం పొంది విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను నిష్ణాతులైన అధ్యాపక బృందంచే అందిస్తూ ప్రభుత్వం అందించే అన్ని రకముల ఉచిత సదుపాయములు కల్పించబడునని ఆయన అన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*




సారపాకలోని ప్రగతి హై స్కూల్ నందు బుధవారం కంటి వెలుగు కార్యక్రమం మొరంపల్లి బంజర పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ స్పందన కంటి వెలుగు క్యాంపు వైద్య అధికారిని డాక్టర్ మౌనికల ఆధ్వర్యంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ప్రారంభించారు. తోలి రోజు ఈ కార్యక్రమానికి మొత్తం 123 మంది కంటీ పరీక్షలకు హాజరయ్యారు. హాజరైన వారిలో అప్పటికప్పుడు అవసరమైన కళ్ళజోడులను అందించారు. ఆపరేషన్ అవసరమైన వారికి సిఫారసు చేశారు. ఉచిత మందులు పంపిణీ చేశారు. క్యాంపు కోఆర్డినేటర్ సడలదేవి, ద్రోణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆత్మాభిమానమే తెలుగుదేశం పార్టీకి బలం

-ఘనంగా 'దేశం' 41వ ఆవిర్భావదినోత్సవం-ఎన్టీఆర్‌కు 'భారతరత్న'ఇవ్వాలి నియోజకవర్గంలో జెండాఆవిష్కరణల్లో డా.వాసిరెడ్డి



మధిర,మార్చి29(ప్రభాతవార్త)

దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి కీర్తిని చాటిన ఘనత మాజీ సిఎం తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారకరామారావుదేనని ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండలంతో పాటు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మధిరలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు .నాయకులు, కార్యకర్తలు,అభిమానుల కేరింతల నడుమ కేక్‌ను కట్‌చేసారు. అనంతరం రైల్వేగేటు, అంబేద్కర్‌సెంటర్,యాదవ్‌బజార్,జిలుగుమాడు, లడక్‌బజార్,బంజారాకాలనిలతో పాటు ప్రతిగ్రామంలో పతాకావిష్కరణల్లో పాల్గొన్నారు. పట్టణంలోని ఎస్సీకాలనీలో చేకూరిబాబూరావు వితరణ చేసిన స్థలంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయగా, దానిని వాసిరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 41ఏళ్ళ తెలుగుదేశం పార్టీ చరిత్రలో నగకాలానికి పైగా అధికారంలో ఉన్నామని అనాడు పార్టీ అమలుచేసిన సంక్షేమపథకాలు,రాష్ట్రఅభివృద్ధికి చేసిన కృషి ప్రజల్లో గుర్తుండిపోతుందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన పాలన, అమలుచేసిన సంక్షేమపథకాలు నేటికీప్రజల మదిలో నిలిచి ఉన్నాయన్నారు. కేంద్రప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇవ్వాలని అందుకు ఆయన అర్హుడని వాసిరెడ్డి అన్నారు. తెలుగుదేశంపార్టీకి నాయకుల కంటే కార్యకర్తలు, ప్రజల అభిమానాలే పెద్ద బలమన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుగులు సహజమని, రానున్న ఎన్నికల్లో తెలుగురాష్ట్రాల్లో పార్టీకి పూర్వవైభవం తప్పకుండా వస్తుందన్నారు. ప్రజలసంక్షేమాన్ని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలును కెసిఆర్ పక్కన పెట్టారని ఎన్నికలప్పుడు ప్రజలను రైతులను, నిరుద్యోగులను, ఉద్యోగులను మభ్యపెట్టి మాయమాటలు చెప్పడమే ఆయనకు పరిపాటిగామారిందన్నారు. ఈకార్యక్రమాల్లో రాష్ట్రనాయకులు చేకూరిశేఖర్‌బాబు,, వంగాలరామకోటి, పట్టణ,మండల మల్లాదిహనుమంతరావు, చెరుకూరికృష్ణారావు, మార్నీడిపుల్లారావు, కౌన్సిలర్లు వంకాయలపాటి నాగేశ్వరరావు, వీరమాచినేనినాగసులోచన, పగిడిపల్లివిజయమ్మ, పగిడిపల్లికాశీరావు, వేల్పులకొండ, చావాశ్రీనివాసరావు, గద్దలరమేష్, చెరుకూరికృష్ణారావు,మేడావెంకటేశ్వరరావు, మైనీడిజగన్, గద్దలప్రకాశ్‌రావు, యడవల్లి నాగభూషణం చిరపంగిఆశీర్వాదంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పోషణపక్షంలో అవగాహన సదస్సు





బోనకల్, మార్చి 29, (ప్రభాతవార్త) :

సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు సంయుక్తంగా పోషణపక్షం కార్యక్రమంలను స్థానిక బోనకల్ మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా (పోషణపక్షం) నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో పోషణపక్షంలో వివిధ రకాల పోషకాహార వంటలు తయారుచేసి స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు. అదే విధంగా శ్రీమంతాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ....లబ్ధిదారులు, తల్లులకు పోషణ విలువలు, అదనపు ఆహార విశిష్టత, తల్లిపాల ఆవశ్యకత, రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపంతో బాధపడే చిన్నారులను గుర్తించి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వంటల పోటీలు, పోషఖాహార ప్రభాతబేరి, పోషణ ర్యాలీలు, యోగాపై అవగాహన, కిచెన్ గార్డెనింగ్ వంటివి నిర్వహిస్తున్నామన్నారు. పౌష్టికాహార లోపం లేని గ్రామం, సంపూర్ణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సరైన పోషణ, పౌష్టికాహారం, త్రాగునీరు పరిశుభ్రతపై అంగన్వాడీ టీచర్లు అధికారులు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అనంతరం మధిర సీడీపీవో శారదశాంతి మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందే సేవలను పూర్తిస్థాయిలో లబ్దిదారులకు తెలియపరిచేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఖాళీ ప్రదేశం ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో పెరటి తోటల పెంపకం, పెంచే మొక్కలను పెంచే విధంగా కృషి చేస్తున్నామన్నారు. చిన్నారులు, కిషోర బాలికలు, బాలింతలను పోషకాహార లోపం నుండి విముక్తులను చేయడం ఆరోగ్యవంతులను చేయడానికి పోషణ్ పక్వాడా దోహదపడనుంది. పోషణ్ పక్వాడాలో ప్రధానాంశాలు ప్రజల్లోకి వెళ్ళే లా పక్కా ప్రణాళికతో ముందుకు వెలుతున్నారు. 15రోజుల పాటు జరిగే కార్యక్రమంలో అనేక విషయాలను ప్రజల వద్దకు చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. అంగన్వాడీ టీచర్లంతా తమ కేంద్రం పరిధిలో విజయవంతం చేసేలా శిక్షణ ఇప్పామన్నారు. మాత, శిశువు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు భారతావని బలంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంది. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించేందుకు ప్రాధాన్యతనిస్తున్నాయి. చిన్నారులు, గర్భిణులలో రక్తహీనత నివారణకు పోషణ్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతిఏటా మార్చిలో 15రోజుల పాటు పోషణ్ పక్వాడా కార్యక్రమానికిక శ్రీకారం చుట్టారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషణ స్థాయిని మెరుగుపరచడంలో పురుషుల భాగస్వామ్యం ప్రాముఖ్యతను పెంచడం, శిశువు పుట్టినప్పటి నుంచి వెయ్యి రోజుల వరకు శిశు పోషణ, పౌష్టికాహారం, ఆహార వైవిధ్యం, రక్తహీనత, విరేచనాల నివారణ, పరిశుభ్రతపై ప్రధాన ప్రచార అస్త్రాలుగా పోషణ్ పక్వాడా కార్యక్రమాలు చేపడుతున్నారు. భార్యాభర్తలకు వంటల పోటీలు నిర్వహించి గర్భిణులు, బాలింతలు చిన్న పిల్లలు ఉన్న మహిళలకు భర్తల సహకారం ఎంత అవసరమో సవివరంగా వివరిస్తారు. పనిచేసే కార్మిక మహిళలకు సైతం వారి భర్తల సహకారం గురించి అర్ధమయ్యేలా చెబుతారు. కూరగాయల సాగు, విద్య మీద, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలలో పాటు హాస్టల్‌లో ఏలా ఏర్పాటు చేయాలో....? వివరిస్తారు. ఈ సందర్భంగా మనకు స్థానికంగా దొరికే చిరుధాన్యాలు వాటి యొక్క పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.... ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి పోషణ పక్షం కార్యక్రమాలను అనుసరించి అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకొని నవారి సూచనల మేరకు పోషక ఆహారాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా॥ స్రవంతి, ఎపీవో పద్మలత, ఏసీడీపీవో కమలప్రియ, వైస్ ఎంపీపీ రమేష్, సూపర్‌వైజర్ రమాదేవి, పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిరప ఆయిల్ కర్మాగారాన్ని నిర్మించొద్దు

డోర్నకల్, మార్చి29, (ప్రభాతవార్త)

మిరప ఆయిల్ కర్మాగారాన్ని నిర్మించొద్దని గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని తొడేళ్లగూడెం గ్రామశివారులో నిర్మిస్తున్న ఆయిల్ కర్మాగారం వల్ల తమ ఆరోగ్యాలు చెడిపోతాయని కర్మాగారాన్ని ఇక్కడ నిర్మించోద్దని గ్రామస్తులు తెగేసి చెబుతున్నారు. అధికారులు, ఫ్యాక్టరీ యజమానులు సంయుక్తంగా జరిపిన చర్చలు కూడా విఫలం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, ఉద్యానవన జిల్లా అధికారి సూర్యానారాయణ, ఎంపిఇవో అపర్ణ, సర్పంచ్ అంజయ్య పాల్గొన్నారు.




## నేటి రాములోరి కళ్యాణానికి ఆలయాల ముస్తాబు



మధిరటౌన్,మార్చి29(ప్రభాతవార్త)

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మధిర పట్టణంలోని ప్రసిద్ధ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం,రైల్వేకాలనీలోని కోదండరామాలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఆలయాలలో సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణానికి ఏర్పాట్లు చేసారు. భక్తిశ్రద్ధలతో పాటు వైదిక సాంప్రదాయాలకు అనుగునంగా భద్రాచలంలో నిర్వహించే క్రతువును అనుసరిస్తూ మధిరలో కళ్యాణపు తంతును నిర్వహించడం కొనసాగుతోంది.మధిరలోని సీతారామాలయం, కోదండ రామాలయంలో జరిగే వేడుకలకు పరిసర గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు హాజరవుతుంటారు. ఇదే క్రమంలో ఈఏడాది కూడా ఆలయాలలో చలువపందిళ్ళను, భక్తులు స్వామివార్లను దర్శించుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీలు చేపట్టాయి. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే కార్యక్రమానికి జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ దంపతులు కళ్యాణ జరిపించనున్నారని ఆలయకమిటి ఛైర్మన్ పల్లపోతుప్రసాదరావు తెలిపారు.

## జిల్లా నాయకునిపై దాడియత్నాన్ని ఖండిస్తున్నాం :బిజెపి



మధిరటౌన్,మార్చి29(ప్రభాతవార్త)

నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలంలో మంగళవారం పర్యటిస్తున్న తమ పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లాసత్యనారాయణపై కొంతమంది గ్యాంగ్‌గా ఏర్పడి వివాదాలు సృష్టిస్తున్న వ్యక్తులు దాడికి యత్నించడంను ఆపార్టీ జిల్లా కార్యదర్శిచిలువేరు సాంబశివరావు,అధికారప్రతినిధి రామిశెట్టినాగేశ్వరరావు తదితరులు తీవ్రంగా ఖండించారు. బుధవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో నయామ్‌గ్యాంగ్ పేరుతో కొంతమంది ఆగడాలు సృష్టిస్తున్నారని, ఇటువంటి అసాంఘీకశక్తుల పట్ల పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు డివిఎన్‌సోమేశ్వరరావు, స్వర్ణాకర్,కాసినవాగభూషణం, ఎస్‌కె.జానీ,బి. రామకృష్ణ తదితరులున్నారు.

## 'వాసిరెడ్డి'ని ఘనంగా సన్మానించిన చంద్రబాబు

మధిరటౌన్,మార్చి29(ప్రభాతవార్త)



41వ తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో పార్టీకి తొలినుండి సేవలందిస్తూ పార్టీకోసం పనిచేస్తున్న మధిర నియోజకవర్గంకు చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథంను ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయకుడు బుధవారం ఘనంగా సన్మానించారు. పార్టీ ఆవిర్భావవేడుకలను ఉమ్మడిరాష్ట్ర శ్రేణులతో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కాసానిజ్ఞానేశ్వర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమానికి రాష్ట్రనలుమూలల నుండి పెద్దఎత్తున పార్టీ సీనియర్‌నాయకులు హాజరయ్యారు.




# కార్యకర్తల త్యాగాలు మరువలేనివి

**-బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక సైనికుడు**

**-ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



లక్ష్మీదేవిపల్లి, మార్చి 29- (ప్రభాతవార్త): కార్యకర్తల త్యాగాలు మరువలేనివని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక సైనికుడని కొత్తగూడెం నియోజక వర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని గట్టుమళ్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వ అని, మూడోసారి సీఎంగా కేసీఆర్ ఉంటారని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, కొట్టి వెంకటేశ్వర్లు, కాసుల వెంకట్, అన్వర్‌పాషా, వజ్జా రాజు, దామోదర్ యాదవ్, కొల్లు పద్మ, జక్కుల సుందర్, సర్పంచ్‌లు భట్టు పవిత్ర, మాడం సుజాత, బక్కయ్య, లగడపాటి రమేష్, శేషాద్రి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణ

కొత్తగూడెం టౌన్, మార్చి 29 - (ప్రభాతవార్త):




ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక బూడిదగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను బుధవారం పంపిణీ చేశారు. పరీక్ష ప్యాడ్, పెన్నులు, జామెట్రీ బాక్సులను అందించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ లద్దు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామేశ్వరరావు, బాలరాజు, శైలేష్, సంజయ్, రిషికేష్, అమరేందర్, హీమన్, రాజేష్‌లు పాల్గొన్నారు.

## మొక్కల రాజశేఖర్‌కు సన్మానం

కొత్తగూడెం టౌన్, మార్చి 29 - (ప్రభాతవార్త): ప్రకృతిని పరిరక్షించాలని పరితపిస్తూ హరిత దీక్షను చేపట్టి, గత వెయ్యి రోజుల నుంచి ప్రతీ రోజు మొక్కలు నాటుతున్న రాజశేఖర్ మార్గం అనుసరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. మొక్కల రాజశేఖరన అభినందన సభను పురస్కరించుకొని బుధవారం రాత్రి స్థానిక బస్టాండ్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. సొంత ఖర్చులతో రోజు ఒక మొక్కను నాటుతూ దాని బాగోగులు చూస్తూ జియో ట్యాగింగ్ చేయడం అభినందనీయమని అన్నారు. ఆశ్రమ నిర్వాహకులు కేహెచ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు, కలవల చంద్రశేఖర్, బత్తుల కృష్ణయ్య, మొక్కల వెంకటయ్య, ఎర్రా కామేష్, కల్లోజి శ్రీనివాస్, సుగుణారావు, గుండపనేని సతీష్, శంకర్, మల్లెల రామనాథం, వెంకట్, బాలు, శిరీషా, రత్నకుమారి, పిల్లి రాజేశ్వరరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ

చెన్నారావుపేట, మార్చి 29, (ప్రభాతవార్త) మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సమాజసేవ లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ఈజెఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు కార్మికుల శ్రమను గుర్తించి వారికి ఉగాది నూతన సంవత్సర శుభ సందర్భంగా బట్టలు పంపించడం జరిగింది.ప్యాకెట్లను స్థానిక మండల బీజేపీ నాయకులు నూకల కృష్ణ అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమను గుర్తించి బట్టలు పంపించిన మదన్ మోహన్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.వారికి ఈ ఉగాది నూతన సంవత్సరంలో ప్రజా సేవ మరింత చేసే అవకాశం భగవంతుడు కల్పించాలని వారు అభిలాషించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరి లక్ష్మి, ఉప సర్పంచ్ మెడి వెంకన్న, కోఆప్షన్ సభ్యులు దేవ్ సింగ్, ఎస్ఎంసి చైర్మన్ జటోతు యాకూబ్, ఆర్ఎంపి కత్తి స్వామి, లింగాల సారంగం, దుడయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలలో మంచినీటి వసతిని కల్పించాలి

నల్లబెల్లి, మార్చి 29, (ప్రభాతవార్త) పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో విద్యార్థు లకు మంచినీటి వసతి కల్పించాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ ఆదేశించారు. బుధవారం మండలంలోని రుద్రగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను ఆయన సందర్శించారు.ముందుగా పరీక్షా కేంద్రాలలో తరగతి గదులలో సోడియం హైపోక్లోరైడ్ స్ప్రే చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.అన్ని గామాల పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లు, పరీక్ష కేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చూడడంతో పాటు చెత్తను తొలగించి హైపోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేయాలని ఆదేశించారు.వీరి వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కోబల్‌సింగ్‌కు ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, మార్చి 29, (ప్రభాతవార్త) మండలంలోని పిజీ తండా గ్రామానికి చెందిన కోబల్‌సింగ్ అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండ బాలసముద్రం చక్రవర్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డాక్టర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కోబల్‌సింగ్‌కు రూపాయలు 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ మంగమ్మ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం:సర్పంచ్ తప్పేట రమేష్

చెన్నారావుపేట, మార్చి 29, (ప్రభాతవార్త) లింగాపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.పోషణ పక్ష ర్యాలీలో సర్పంచ్ తప్పేట రమేష్ మాట్లాడుతూ చిరు ధాన్యాలలో ఔషధ గుణాలు కలిగి ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఎన్నో వ్యాధులను నివారించుటలో చిరుధాన్యాలు తోడ్పడుతాయని ముఖ్యంగా ఉబకాయం, అర్థరైటీస్, మధుమేహం, కోలేస్ట్రాల్ మరియు గుండె సంబంధిత వ్యాధులకు ప్రత్యేక ఆహారంగా తీసుకోవచ్చని ప్రాణాంతకమైన క్యాన్సర్‌లను కూడా నివారిస్తాయని ముఖ్యంగా గర్భిణీలు,చిన్న పిల్లలకు ఆహారంగా ఇవ్వాలని చిరుధాన్యాలలో ఖనిజలవణాలైన, ఇనుము,జింక్, మెగ్నీషియం, పార్పరస్, ఫోలిక్ ఆసిడ్, రైబోఫ్లెవిన్ అను విటమిన్స్ అధిక సంఖ్యలో ఉండి ఆరోగ్యాన్ని కాపాడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, అంగన్వాడీ టీచర్ ఊర్మిళ, ఉపాధ్యాయులు సురేష్, ఇంద్ర కర్ణాకర్, చిప్ప పరమేశ్వర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 29, (ప్రభాతవార్త) తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా జరిగాయి.41 ఆవిర్భావ వేడుకను పురస్కరించుకొని మండల కేంద్రం చెన్నారావుపేటలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు.ఇందులో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అదువు నరసింహారావులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు ఎండి జానీమియా, గ్రామ పార్టీ అధ్యక్షులు అదువ మహేష్, గుండెబోయిన భిక్షపతి, కుక్కల సాంబయ్య, తొగరు రాజాలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు టీఎస్‌పీఎస్సీ డేటా ఎక్కడిది.?

**- కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి**

**- టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెం, మార్చి 29- (ప్రభాతవార్త): టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో కేసీఆర్ కుటుంబానికి సంబంధం ఉందన్న విషయం రోజురోజుకు బలపడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ కేసు సీబీఐకి అప్పగించాలని, కేటీఆర్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని, టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కేసు డేటా మంత్రి కేటీఆర్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి ఇచ్చారా లేక కమిషన్ సభ్యులు ఇచ్చారా చెప్పాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ తో అసలు కేటీఆర్‌కు సంబంధం ఏంటని, ఆయన ఏ హోదాలో పేపర్ లీకేజీపై డేటాతో మాట్లాడారని ప్రశ్నించారు. తనకేం సంబంధం లేదంటూనే డేటాతో మాట్లాడారని, టీఎస్‌పీఎస్సీ తరఫున వకాల్తా పుచ్చు కున్నట్లు మాట్లాడారన్నారు. పేపర్ లీకేజీతో ఐటీ శాఖకు ప్రత్యక్ష సంబంధం ఉందన్న విధంగా కేటీఆర్ మాట్లాడారని, పేపర్ లీకేజీ సమయంలో జనార్థన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారని, మళ్లీ ఆయన మీడియా ముందుకు ఎందుకు రాలేదని అన్నారు. కేసును పక్కదారి పట్టించేందుకు కేటీఆర్ ఎందుకు చెప్పున్నారని నిలదీశారు. ఈ కార్యక్రమంలో సాయి, జెట్టి ఆనందరావు, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, చెనిగరపు నిరంజన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# దశావతారముల సీతారామాలయంలో కళ్యాణానికి తలంబ్రాలు సిద్ధం

పాల్వంచ, మార్చి 29 - ప్రభాతవార్త: పాల్వంచలోని శాస్త్రీ రోడ్‌లో ఉన్న దశావతారముల శ్రీ సీతారామాలయంలో గురువారం జరగబోయే కల్యాణ మహోత్సవానికి గోటితో వలచిన గోటి తలంబ్రాలను సీతారామ సేవాదళ్ సభ్యులు నటరాజ్ సెంటర్ నుంచి వేద మంత్రోచ్ఛరణల మధ్య మేళతాళాలతో దేవాలయానికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా తలంబ్రాలు కలిపారు. అదే విధంగా పుష్పులను అలంకరణ కోసం ఏర్పాట్లు చేశారు. గరుడ హోమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వేద పండితులు శ్రీగోపాలాచార్యులు,



శ్రీనివాసాచార్యులు ఈ వేడుకను జరిపించారు. సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి ఎదుర్కోళ్లు ప్రారంభం అయ్యాయి. ఆలయ ఈవో రజనీకుమారి, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ మాట్లాడుతూ... స్వామివారి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, సుమారు 20 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకోసం తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులందరూ, ఆలయ సిబ్బంది, భక్తబృందం పర్యవేక్షిస్తున్నారు.




## రైతు సంక్షేమమే పాల్వంచ సొసైటీ పాలకవర్గం లక్ష్యం

పాల్వంచ, మార్చి 29 - ప్రభాతవార్త: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ రుణాలు పంపిణీ, సకాలంలో ఎంఆర్‌పీ ధరలకే ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలుపై గత ఐదు సీజన్లలో కమీషన్ పెండింగ్‌లో ఉందని, అధికారులు వెంటనే సొసైటీ కమిషన్ ఇవ్వాలని సూచించారు. కాంపెల్లి కనకేష్, బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, సామ జనార్ధన్‌రెడ్డి, చౌగాని పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణం కోసం సర్వం సిద్ధం

చంద్రుగొండ, మార్చి 29 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి గుడి ఆవరణలో నేడు జరిగే శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం కోసం సర్వం సిద్ధం చేసినట్లు పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తుల కోసం ఆలయాల ముందు చలువ పందిళ్ల ఏర్పాటు చేసినట్లు సీతారామ కల్యాణ మహోత్సవానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పురోహితులు విప్పర్ల వెంకటరామకృష్ణమూర్తి తెలిపారు. అదే విధంగా కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో స్వామివారి కల్యాణ మహోత్సవం జరగనుంది. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పవన్‌కుమార్, వైస్ చైర్మన్ బుంగ బాబు, కమిటీ సభ్యులు కిరణ్, నాగా తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన విజయవంతం కావాలి

చుంచుపల్లి, మార్చి 29 - ప్రభాతవార్త:



ఆదివారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లక్ష్యా గార్డెన్స్‌లో జరగనుందని, ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం చంద్రుగొండలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాల్లో భాగంగా రెండవ తేదీన ఆదివారం నాడు అయ్యన్నపాలెం గ్రామంలో ఉన్న లక్ష్య గార్డెన్స్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు, అతిరథ మహారథులు, ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావులు హాజరవుతారని అన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, వెంకటనారాయణ, పవన్‌కుమార్, భూపతి రమేష్, మేడ మోహన్‌రావు, రామరాజు, రసూల్, బీలు, సూర వెంకటేశ్వర్లు, వంకాయలపాటి బాబురావు, శ్రీను, లక్ష్మణ్, తుంగారం సర్పంచ్ కుమారి శ్రావణ్, అంజన్‌రావు, వెంకయ్యలు పాల్గొన్నారు.

## షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన

లక్ష్మీదేవిపల్లి, మార్చి 29 - ప్రభాతవార్త:



సైబర్ నేరాలపై షీటీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రస్తుతం జరుగుతున్న నేరాలు, దాడుల నుంచి ఎలా రక్షించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

కొత్తగూడెం, మార్చి 29- ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా నాయకుడు కనుకుంట్ల కుమార్ ఆధ్వర్యంలో పాత కొత్తగూడెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, టీడీపీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కిషోర్ బాబు, వెంకన్న, సురేష్, రాజు, రాజమొగిలి పాల్గొన్నారు.

## ప్రశాంతినగర్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

కొత్తగూడెం టౌన్, మార్చి 29 - ప్రభాతవార్త:



సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు ప్రశాంతినగర్‌లో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. డాక్టర్ పరశురాములు, స్టాఫ్ నర్సు సీమా ఆధ్వర్యంలో 75 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జీకేవోసీ సీనియర్ పీవో శ్రావణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రుగొండ పాఠశాల వార్షికోత్సవం

చంద్రుగొండ, మార్చి 29 - ప్రభాతవార్త: మండలంలోని చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ ఈ వేడుకలో పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం ఉండేటి ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో స్థానిక జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ, ప్రముఖ విద్యావేత్త, కవి, రచయిత, సామాజిక వేత్త, జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ సీపీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్షల పట్ల అవగాహన కలిగించడంతో పాటు భావిభారత పౌరులుగా ఎలా ఎదగాలో తెలియజేశారు. మంచి ర్యాంకులు సాధించి పాఠశాలకు, మండలానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి, ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి బహుమతులు అందించారు. ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టీచర్లు మంజుశ్రీ, ఆదిలక్ష్మీ, నరసింహారావు, రాజశ్రీ, వాజీద్, ఉమారాణి, హుషమ్, లక్ష్మణ్, కైసరి బేగం, రాములు, కృష్ణ, స్వరూప రాణి, నరేష్, మహేశ్వరి, కరుణ, రాధాకుమారి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.



## దేశ ప్రజలకు ద్రోహం చేస్తున్న బీజేపీని గద్దె దించాలి

కొత్తగూడెం టౌన్, మార్చి 29- ప్రభాతవార్త:




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశానికి ప్రమాదకరంగా మారిందని, దీన్ని గద్దె దించేందుకు ప్రతిపక్షాలు ఏకమై దేశాన్ని రక్షించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరిభవన్‌లో జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ఆమట్లాడుతూ... దేశంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థతో పాటు పెదరికాన్ని పూర్తిగా నాశనం చేయడానికి పూనుకుందని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను హరిసూనత వారిపై ఉక్కుపాదం మోపుతోందని, ప్రతిపక్షాలను అణిచివేయాలనే కుట్రతోనే వారిపై అవినీతి ఆరోపణలు రుద్దుతూ ఈడీ, సీబీఐ, ఇన్‌కంట్యాక్స్ సంస్థలతో కేసులు పెట్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య విద్వేశాలు రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటోందని అన్నారు. ఏప్రిల్ 14 నుంచి నెల రోజుల పాటు భద్రాద్రి జిల్లాలో చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని కోరారు. ముత్యాల విశ్వనాథం, బందెల నర్సయ్య, పుల్లారెడ్డి లక్ష్మీకుమారి, ఏపూరి బ్రహ్మం, సలీంలు పాల్గొన్నారు.

## బస్తీ వాసులకు పట్టాల మంజూరు

ఇల్లెందు రూరల్, మార్చి 29 - ప్రభాతవార్త:




ఇల్లెందు స్టేషన్ బస్తీలోని 537 సర్వే నంబర్‌లో సింగరేణి లీజు భూమిని సింగరేణి రెవెన్యూ శాఖ వారికి అప్పగించారు. స్టేషన్ బస్తీలో 537 సర్వే నంబర్లు గల భూమిలో వందేళ్లుగా నిర్మించుకున్న గృహాలకు జీవో నంబర్ 76 ద్వారా క్రమబద్దీకరించాలని, సుమారు 300 గృహాలకు పట్టాలు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ మాట్లాడుతూ... ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అతి త్వరగా తమ పనులు ప్రారంభించాలని ఎంఆర్వో కృష్ణవేణి, సింగరేణి ఆఫీసర్ మంగీలాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరన్న, శ్రీను, శివప్రకాష్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

# కల్యాణానికి ముస్తాభైన రామాలయం









సీతారాముల కల్యాణం చూతము రారండి









## మండల అభివృద్ధి నిధులు మంజూరు పట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29:*




మణుగూరు మండల అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు పట్ల మండల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు మాట్లాడుతూ మండల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ప్రత్యేంగా కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో 14 పంచాయతీలకు సుమారు రూ.50 కోట్ల నిధులు కేటాయించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంత పెద్ద ఎత్తున మండలానికి నిధులు కేటాయించడం ఇదే తొలిసారి అని, అభివృద్ధిపై ఎమ్మెల్యే రేగాకు ఎంతో శ్రద్ధ ఉందన్నారు. ఈ నిధుల ద్వారా అన్ని రకాల రోడ్డు, డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్‌తోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, జీ.కోటేశ్వరరావు, ఎం.సమ్మక్క, ఏనిక ప్రసాద్, రజిత, జంపేశ్వరి, ఈశ్వరమ్మ, కృష్ణవేణి, రాంబాబు, జావీద్ పాషా, సురేష్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ మహోత్సవ్ ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 29:*




మణుగూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ్ మహోత్సవ్ మార్షల్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు గంటా రమేష్, కుడితిపూడి వెంకటేశ్వరరావు, తారా ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది నాజర్, దుబాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 41వ ఆవిర్భావ దినోత్సవం

*అశ్వాపురం,మార్చి29,ప్రభాతవార్త.*

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండలకేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలదండలువేసి నివాళులు అర్పించారు.అశ్వాపురం ఎంపీటీసీ తుళ్ళూరి గంగాభవాని పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి,మిఠాయిలు పంచిపెట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పార్టీని స్థాపించి తొమ్మిది నెలలకే అధికారం చేపట్టిన ఘనత నందమూరి తారక రామారావుదేనన్నారు.రెండు రూపాయలకు కిలోబియ్యం,జనతా వస్త్రాలు,ఆస్తిలో మహిళలకు సమానహక్కు,తాలూకా వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేశారని,తెలుగువారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా విస్తరింపజేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొర్రపాటి వీరసింహం,కూరపాటి చలపతిరావు,కందుల వీరయ్య,సాయిన్ని సంపత్‌కుమార్, వాసు,నర్సింహనాయక్,బెజ్జంకి రవి,సత్యనారాయణ, నాగేశ్వరరావు,రాయల భాస్కర్‌రావు,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## రహదారుల మంజూరు పట్ల హర్షం

**-విప్ రేగా కృషితో మండలంలో శరవేగంగా అభివృద్ధి పనులు**

**-బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి**

*పినపాక ప్రభాతవార్త :*



ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కృషితో మండలంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశంలో ఎంపీపీ గుమ్మగి గాంధీ టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా రూ.19కోట్ల50లక్షలతో 10 గ్రామాలకు బీటీ రహదారులు నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నిధులు మంజూరు చేయడం పట్ల పినపాక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. విప్ రేగా కాంతారావు కృషితో నిధులు భారీగా మంజూరయ్యాయన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆత్మకమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, సహకార సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, బోలిశెట్టి నరసింహారావు, బిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సత్తిబాబు, బుల్లిబాబు, కోడం నరసింహారావు, ఎంపీటీసీ కాయం శేఖర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మొగిలిపల్లి నరసింహారావు, కటకం గణేష్, ప్రజాప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారక్క, పోచమ్మ జాతర

**-పలువురు ప్రజాప్రతినిధులకు ఆలయ కిమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

*పినపాక ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో దేవనగరం గుట్టపై కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారక్క బద్ది పోచమ్మ జాతరను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుగువారపు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ గుమ్మగి గాంధీ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ గుమ్మడి గాంధీ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మొగిలిపల్లి నర్సింహారావు, ఎంపీటీసీ ఖాయం శేఖర్‌లకు తోలెలం వంశస్థులు ఘనంగా సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవరబాల తొలెం నాగయ్య, రాంబాబు, శ్రీను, రవీందర్, జనార్ధన్, గోవర్ధన్, ఆలయ పూజారులు మద్దెల పటేల్, భక్తులు పాల్గొన్నారు.

# విద్యలో ఉన్నతస్థాయికి ఎదగాలి

- ఎమ్మెల్సీ తాతా మధు
- వేడుకగా స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం
- వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ
- అబ్బురపర్చిన విద్యార్థుల నృత్యాలు







ఖమ్మం విద్యావిభాగం, మార్చి 29 ప్రభాతవార్త:

స్థానిక స్మార్ట్‌కిడ్జ్ స్కూల్ 11వ వార్షికోత్సవం స్థానిక సప్తపది ఫంక్షన్ హాల్లో బుధవారం ఆనందోత్సవాలతో జరిగింది. విద్యార్థులు, సాంప్రదాయ నృత్యంతో అతిథులకు, తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. తొలుత అతిథులు ఎమ్మెల్సీ తాతా మధు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకట రమణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్. ప్రశాంతి, పాఠశాల డైరెక్టర్లు చింతనిప్పు సుకన్యలు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి తాతా మధు మాట్లాడుతూ.. స్మార్ట్‌కిడ్జ్‌లో విద్యార్థులను ప్రత్యేక శైలితో తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య పాఠశాల ప్రగతి నివేదికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంతో జిల్లాలోనే ఒక ప్రత్యేక విద్యాసంస్థగా ఎదిగిందన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతికం, సైన్స్ ఎక్స్‌పో, సృజనాత్మక అంశాలు, పర్వదినాల నిర్వహణ, ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహణ, స్కూల్‌డేలు, సామాజిక సేవా కార్యక్రమాలు, హరితహారం తదితర విభాగాల్లో విద్యార్థులను ఎదిగేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.

నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, బాల్యంలో నేర్చుకున్న విద్య పునాదులతోనే రేపటి భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు. అందుకే చిన్నారులు చదువుల పట్ల శ్రద్ధగా ఉండి ఎదగాలన్నారు. ఫేమా కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్న పాఠశాల యాజమాన్యం పనితీరు అభినందనీయమన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకట రమణ మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు ప్రముఖ స్థానం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రోత్సహించాలన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను తమ పిల్లలకు తెలియజేస్తూ వారిని సమాజంలో ఉన్నతంగా నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం, ఆహార పదార్థాల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. సభలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. సభానంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ, జానపద, గిరిజన, పాశ్చాత్య నృత్యాలు అందరిని ఉర్రూతలూగించాయి.




## పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం

- నగర మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 29 ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం ఉంటుందని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్పొరేటర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది, ప్రజలతో కలిసి స్వచ్ఛత మాషాల్ మార్చ్ (ప్రతిజ్ఞ) చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిసరాలు బాగున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం జరిగిందని, ఈ విషయాన్ని ఖమ్మం నగర ప్రజలు, వర్తక యజమానులు గుర్తించాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నగరంలో పలుచోట్ల పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని, తద్వారా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత నగరంగా గుర్తింపు పొందగలమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల దగ్గరే తడి చెత్తను కంపోస్ట్ చేసి ఉపయోగించుకోవాలన్నారు.

## లబ్ధిదారులకు ఆసరా పింఛన్ కార్డులను అందజేసిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 29 ప్రభాతవార్త:



రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోగల 26,32వ డివిజన్లలో ఆసరా పింఛన్ కార్డులను బుధవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులందరికీ ఉపయోగపడే విధంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని, అర్హులైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ దోన్‌వాన్ సరస్వతి, రాజు, బుజ్జి, సరిత, రాణి, బూత్ కన్వీనర్లు సత్యనారాయణ, గణేష్, కిషోర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో స్వచ్ఛభారత్ వారోత్సవాలు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 29 ప్రభాతవార్త:



స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం 23 డివిజన్ పరిధిలో స్వచ్ఛ ఖమ్మంగా ఉండాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ షేక్. మక్బూల్ మాట్లాడుతూ.. మహిళలు ఇంటిలోని చెత్తను బహిరంగ ప్రదేశాల్లో గానీ, రోడ్డుమీద, ఖాళీస్థలంలో గానీ వేయకుండా మీ ఇంటివద్దకు వచ్చే మున్సిపల్ వాహనం, స్వచ్ఛభారత్ ఆటోలో వేయాలని అన్నారు. తడి, పొడిచెత్తను వేరుచేసి ఇవ్వాలని, డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, రాణి, ఝాన్సీలక్ష్మీ, హెలెన్, జ్యోతి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐటీలో ముగిసిన అగ్రిటెక్ ఇంటర్న్‌షిప్

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 29 ప్రభాతవార్త:



గత 10 రోజులుగా ఖమ్మం ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో స్వేచ్ఛ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్రిటెక్ ఇంటర్న్‌షిప్ బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ ఇంటర్న్‌షిప్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనాలని, వ్యవసాయం రంగంపై పరిశోధించాలనే ఉత్సుకత, అధునాతన సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషిన్ లెర్నింగ్ తదితర అంశాలపై వారు చూపిన శ్రద్ధ చూడ ముచ్చటగా ఉందన్నారు. తమ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక బాధ్యతను కూడా మరువలేదన్న విషయాన్ని ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా నిరూపించారని అన్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రీ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ విద్యార్హతలు పెంచుకొనేందుకు, సమాజంపై వారి బాధ్యతను గుర్తు చేసుకొనేందుకు ఇటువంటి ఇంటర్న్‌షిప్‌లు ఉపయోగపడతాయని, భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు సృజనాత్మక శక్తి పెంచుకునేందుకు మరిన్ని ఇంటర్న్‌షిప్‌లు చేయాలని, అలాగే సమాజం పట్ల తమ బాధ్యతను ఎప్పటికీ మరువ కూడదని, అన్నారు. స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర మాట్లాడుతూ.. మిషన్స్ అనేవి రైతులకు సహాయ కారిగా ఉండాలన్నదే ఈ ఇంట ర్న్‌షిప్ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, ప్రవీణ్ కుమార్, సుభాష్ చందర్, రవీంద్ర బాబు, టీపీఓలు ఎన్. సవిత, ఎ. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కరకగూడెం,(ప్రభాతవార్త):*



కరకగూడెం మండల కేంద్రంలో టీడీపీ 41వ ఆవిర్భావం సందర్భంగా మండల అధ్యక్షుడు సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టడమే లక్ష్యంగా నటనా సార్వభౌమ నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం 1982 మార్చి 29న పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకివచ్చి చరిత్ర సృష్టించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి ప్రత్యేకంగా గుర్తింపు తీసుకొచ్చి ఢిల్లీలోను రాజకీయాలు చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయాల్లో కూడా టీడీపీ క్రియా శీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాయం లక్ష్మినారాయణ, గుండ్ల సంతోష్, వీసం సత్యనారాయణ, చందా పరమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరండి

### -ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 29:*



ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చేరాలని ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ కోరారు. ఆయన బుధవారం దోస్త్ అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా మణుగూరు, పినపాక, అశ్వాపురం మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు చేరేలా జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రమేష్‌బాబు, రామతిరుపతి, భాస్కర్‌రావు, అశోక్, నాగిరెడ్డి, సాంబమూర్తి, శిరీష, సతీష్, జబ్బార్, సువర్ణ, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### -టీఎస్‌పీఈఈయూ ఆధ్వర్యంలో సీఈ బిచ్చన్నకు వినతి

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 29:*



అపరిష్కృతంగా ఉన్న బీటీపీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్‌వీ ఈయూ–1535 ఆధ్వర్యంలో బుధవారం చీఫ్ ఇంజినీయర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. తొలుత జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.ప్రసాద్, రాజమనోహర్, వెంకటేశ్వర్లు, పుల్లారావు, రత్నాకర్, రామచందర్, రమణ, అనిల్, రవి, సునిత, శివకుమారి, రమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విషయంలో బాధ్యతాయుతంగా నడుచుకోవాలి

### -మణుగూరు ఏరియా ఆడిట్ మీటింగ్‌లో జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 29:*



సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థ అని ప్రతి విషయంలో ఉద్యోగులు జాగ్రత్తతో బాధ్యతాయుతంగా నడుచుకోవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు నిర్వహించిన ఏరియా ఆడిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రతి మూడు నెలలోసారి ఆడిట్ మీటింగ్‌లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగి ఆడిట్ నివేదికలు సకాలంలో సమర్పించాలని అన్నారు. మణుగూరు ఏరియాకు సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం ఎంతో అభినందనీయం అని డీజీఎం(ఇంటర్నల్ ఆడిట్) భీభత్స అన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు వెంకటరమణ, నాగేశ్వరరావు, వీరభద్రుడు, రవీందర్, సురేష్, వెంకట్రావ్, రమేష్, శ్రీనివాసమూర్తి, శ్రీనివాస్, అనురాధ, డాక్టర్ శేషగిరిరావు, అబ్దుల్ షబ్బీరుద్దీన్, అవినాష్, మదార్ సాహెబ్, రమేష్, ప్రశాంతి, సంధ్యారాణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదమ్ముల భావంతో విధులు నిర్వహించాలి

### -అన్ని విధాలుగా ఓబీ కార్మికులకు న్యాయం

### -మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 29:*



ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ ఓబీ యూనియన్‌కు కట్టుబడి ఉండాలని అన్నదమ్ముల భావంతో విధులు నిర్వహించాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. మణుగూరు ఏరియా కేవీఎల్‌పీ మహాలక్ష్మీ కంపెనీ నందు బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్ నందు వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో అన్ని హక్కులు సాధించుకున్నామని అన్నారు. ఎన్నో ట్రేడ్ యూనియన్లు ఉన్న కాని ఏ ఒక్క యూనియన్ ద్వారా ఓబీ కార్మికులకు న్యాయం జరగలేదన్నారు. బీఆర్ఎస్ ఓబీ యూనియన్ ఏర్పడ్డాక కార్మికులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. కత్తి రాము, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 29:*



మణుగూరు మండలంలో తెలుగు దేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కోఆర్డీనేటర్ దొడ్డి కృష్ణ, సమితి సింగారం సర్పంచ్ బచ్చల భారతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తొలుత టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మడి శాంత, మద్దెల భద్రయ్య, మల్లీడి లోకేశ్వర్‌రావు, ఎలమాటి పూర్ణచందర్‌రావు, కృష్ణ, వెంకటనర్సయ్య, సుధాకర్, రామారావు, సోమేష్‌కుమార్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో టెక్నికల్ అసిస్టెంట్ మృతి

*అశ్వాపురం,మార్చి29,(ప్రభాతవార్త).*



మండలం లోని మల్లెలమడుగు, మొండికుంట, నెల్లిపాకబంజర, అమ్మగారిపల్లి పంచాయతీలలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొండా దామోదర్(45)మధిర మండలంలోని మడిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బుధవారం మధ్యాహ్నం మృతిచెందారు. ఆయన మృతిపట్ల నాలుగు పంచాయతీల పాలక వర్గసభ్యులు, ఉపాధిహామీ సిబ్బంది ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు.

## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

### -మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 29:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి ఆసుపత్రి నందు కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అండర్‌గ్రౌండ్ మైన్‌లో పని చేసే వారికి లాంగ్ షూస్ ఇవ్వాలని, కార్మికులకు ప్రతి నెల ఇన్‌సెంటివ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుర్గా, మహాలక్ష్మీ ఓబీ కంపెనీల్లో ట్రైనింగ్ ఇచ్చి కార్మికులను నియమించాలని, మణుగూరు ఏరియాలో క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకున్నందున మరమ్మత్తులు చేపట్టాలని, అంతర్గత రోడ్డు నిర్మించాలని తదితర సమస్యలను ఏరియా జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## ట్రేడ్స్‌మెన్లకు ట్రాన్స్‌ఫర్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 29:*




ట్రేడ్స్ మెన్లకు ట్రాన్స్‌ఫర్ కౌన్సిలింగ్ నిర్వహిం చాలని సీఐటీయూ మణుగూరు బ్రాంచి కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీఐటీయూ ఆఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈపీ టెక్నిషియన్లు ఫిట్టర్, ఎలక్ట్రీషన్‌లకు 2019 నుండి కౌన్సిలింగ్ లేకుండా పోస్టింగ్ తీసుకుని అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత సంవత్సరం జూన్ నెలలో కౌన్సిలింగ్ కొరకు ధరఖాస్తులు ఆహ్వానించిన యాజమాన్యం ఇప్పటి వరకు ఆ ప్రక్రియ మొదలు పెట్టలేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించి వారి సొంత ఏరియాలకు వెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీవీయంవీ ప్రసాద్, ఈశ్వర్‌రావు, రాంమూర్తి, లక్ష్మణ్‌రావు, విల్సన్, రాజు, ప్రభాకర్‌రావు, శంకర్, సత్యనారాయణ, రమేష్, రవి, ముజాఫర్, బుచ్చిరెడ్డి, బిక్షపతి, సుమన్, శివకుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగు,నెల్లిపాకబంజర పాఠశాలల్లో వీడ్కోలు సమావేశాలు

*అశ్వాపురం,మార్చి29,(ప్రభాతవార్త).*

మల్లెలమడుగు,నెల్లిపాకబంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం వీడ్కోలు సమావేశాలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఏర్పాటుచేసిన సమావేశాల్లో విద్యార్థినీ,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదవతరగతి విద్యార్థులు పదవతరగతి విద్యార్థులకు పెన్నులు బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవతరగతి విద్యార్థులు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం విద్యార్థులు ఆటాపాటలతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్లు అధ్వాన్నం

## -ఆదమరిస్తే అంతే సంగతులు

### -రోడ్ల మరమత్తులపై పట్టింపులేని అధికారులు

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త
అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు మరామత్తులు చేపట్టాలని గత కొన్ని నెలల క్రితం మహబూబాబాద్ పార్లమెంట్‌సభ్యురాలు, దిశ చైర్మన్ మాలోతు కవిత సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ రోడ్లపై పడిన గుంతలు పూడ్చిన దాఖలాలు లేకపాయే. స్వయంగా దిశ సమీక్షలో ఎంపి మాలోతు కవిత ఇచ్చిన ఆదేశాలను బేఖాతార్ చేస్తూ ఎలాంటి పట్టింపులేదనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇందులో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి తొర్రూరు డివిజన్ కేంద్రం వరకు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పడగా వాటిని మరామత్తులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇప్పటికే చిన్నచిన్న గుంతల వలన అనేకమంది వాహనదారులతోపాటు



బాటసారులకు కూడా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇటీవల తొర్రూరు ప్రాంతం నుండి మహబూబాబాద్ ప్రాంతానికి ఒ వ్యక్తి ద్విచక్రవాహనంపై వస్తుండగా మహబూబాబాద్ మండలంలోని అమనగల్ గ్రామ సమీపాన రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా అమనగల్-శనిగపురం మధ్యలో ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలు పడి అనేక ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. జిల్లాస్థాయి రోడ్లుభవనాల శాఖ అధికారుల దృష్టికి రోడ్ల మరామత్తులపై విషయాన్ని తీసుకెళ్తే ఆ పరిధి మాది కాదంటూ అది జాతీయ రహదారిగా ఏర్ప డిందని చెబుతున్నారు. ఇలాగైతే ప్రజల ప్రాణాలు రోడ్లపై గుంతలతో పోవాల్సిందేనా అనే అనుమా నాలు ప్రజలు వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పం దిం చి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చేవిధంగా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతు న్నారు.

**-తొర్రూరు వెళ్లే రోడ్డు జాతీయరహదారి అయింది**

**-రోడ్లుభవనాలశాఖ జిల్లా అధికారి తానేశ్వర్**

మహబూబాబాద్ జిల్లాకేంద్రం నుండి తొర్రూరు డివిజన్ కేంద్రానికి వెళ్లే రహదారి ఇప్పుడు జాతీయ రహదారిగా ఏర్పడింది. మా పరిధిలో లేదు. అయినా సంబంధిత అధికారులకు రోడ్డుపై పడిన గుంతల పరిస్థితులను తెలియజేస్తాం.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

మరిపెడ, మార్చి29, ప్రభాతవార్త
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సర్పంచ్ జినక మణిఇద్దయ్య అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విశ్రాంత ప్రిన్సిపాల్ నారంరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, నోట్‌బుక్స్, 4,5వ తరగతికి కోచింగ్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జినక మణిఇద్దయ్య



మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. చదువుకోవాలని ఆలోచన ఉన్నవారికి పుస్తకాలు, నోట్‌బుక్‌లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు బంద్ అవుతున్నారని, విద్యార్థులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని వారికి మేమున్నాం అంటూ రంగారెడ్డి ముందుకొచ్చి విద్యార్థులకు పుస్తకాలను బహుకరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు నారంరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జిన్నా లక్ష్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి




డోర్నకల్, మార్చి29, ప్రభాతవార్త
ప్రతిఒక్కరు బాధ్యతగా బాల్యవివాహాలను అరికట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడివో వి.అపర్ణ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో గ్రామ నిఘాకమిటీలకు పిల్లల అక్రమ రవాణ, బాల్యవివాహాల రద్దుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలల అక్రమ రవాణ, బాల్యవివాహాల నుండి మహిళలను కాపాడడంలో అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఏదైనా సంఘటన జరిగితే చైల్డ్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యదర్శి, సర్పంచ్, ఆశ, అంగన్వాడీ సిబ్బంది జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, మండల పంచాయతీ అధికారి మునివర్, ప్రాజెక్ట్ మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్, శ్రీలత, శ్రీరాం, సాయిచంద్, ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములకు రక్షణ



కురవి, మార్చి29, ప్రభాతవార్త
గత కొంతకాలం నుండి భద్రకాళిసమేత వీరభద్రస్వామి దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అధికారులకు ఫిర్యాదులు అందడంతో బుధవారం మండలకేంద్రంలోని దేవాలయ భూములను ఆర్డివో కొమురయ్య, ఆలయ అధికారి సత్యనారాయణలు సర్వే నెంబర్ 78,79 భూమిలో సర్వే నిర్వహించి మిగతా సర్వే నెంబర్లకు హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన ర్యాలీ



మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త
స్వచ్ఛ సర్వేక్షన్-2023 స్వచ్ఛతోత్సవ్ ఉమెన్స్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డు కార్యక్రమంలో భాగంగా బుధవారం తడి,పొడి చెత్త వేరుచేయడం, ప్లాస్టిక్ వాడకం నిషేదంపై నిర్వహించిన అవగాహన ర్యాలీని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏరియా ఆసుపత్రి నుండి నెహ్రూసెంటర్‌వరకు నిర్వహించి మానవహారంగా ఏర్పడి పట్టణ ప్రజలందరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని, రోడ్లపై చెత్తవేయకుండా పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, కౌన్సిలర్ బొనగిరి గోపిరత్నం గంగాధర్, మెప్మా డిఎంసి విజయ, మేనేజర్ శ్రీధర్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి

మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త



మహిళలు మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలంటే చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని ఐసిడిఎస్ డిడబ్ల్యూ వరలక్ష్మి అన్నారు. బుధవారం ఇంద్రానగర్ కాలనీలో కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు రాక్తహీనతకు గురికాకుండా ఎండాలంటే పోషక పదార్థాలు ఉండే ఆకుకూరలు, గ్రుడ్లు, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. అనంతరం 27మంది గర్భిణీలకు శ్రీమంతాలు, 27మంది పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డేబోరా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉషారాణి, మార్నేని కిరణ్, యాకన్న, పిట్టల గోపాల్, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు స్నేహబిందు, రమాదేవి, సౌమ్య, సులోచన, మహమూద, అండాల్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త: కామేపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కామా సీతారాములు సెంటర్‌లో 30 వసంతాలు పూర్తి చేసుకుని 31వ సంవత్సరం కళ్యాణ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడంజరిగిందని ఉత్సవ కమిటీ ప్రతినిధులు బుధవారం తెలిపారు.కళ్యాణం అనంతరం 3వ,సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వమిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణంను తిలకించాలని కోరారు.వివరాలను వెల్లడించిన ఈ కార్యక్రమంలో కన్నమాల చెన్నయ్య, కామా వెంకటేశ్వర్లు, కన్నమాల వెంకన్న, కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు, మంద మధు, కన్నమాల ముత్తయ్య, మందాల రాము, యనమాల కృష్ణ, మేదర నాగేశ్వరరావు,గడమాల రమేష్, మంచాల వీరభద్రం, కన్నమాల రాజు, మేదర బిక్షం, మంద నరేష్, కామ కళ్యాణ్, మేదర వెంకటేశ్వర్లు, గండమాల లక్ష్మయ్య, సాతునూరి ఖాదర్, సాతునూరి నాగయ్య, మంద్రు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతోనే గర్భిణీ మహిళలకు ఆరోగ్యం



మహబూబాబాద్ రూరల్, మార్చి29, ప్రభాతవార్త:
ప్రతిరోజు అంగన్‌వాడీ సెంటర్‌లలో గర్భిణి, బాలింత, చిన్నారులకు అందించే పౌష్టికాహారంతోపాటు చిరుధాన్యాలతోనే రోగనిరోధకశక్తి మెరుగుపడుతుందని సర్పంచ్ పంజాల యాకసాయిలు అన్నారు. బుధవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శిశుమహోత్సవాలను నిర్వహించారు. అనంతరం గర్భిణీ మహిళలకు పౌష్టిక ఆహారమైన వివిధ రకాల పండ్లు, ఇతర చిరుధాన్యాలతను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర, శ్రీలత, ఆయాలు పాల్గొన్నారు.

## టిడిపితోనే ఆత్మగౌరవం



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మార్చి29, ప్రభాతవార్త
ఆనాడు ఎంతోమందిలో రాజకీయ చైతన్యం తీసుకరావడమే కాకుండా అట్టడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడింది తెలుగుదేశం పార్టీ అని మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య సునిత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించి పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ, నాయకులు ఎండి.ఇమామ్, కారింగుల శ్రీనివాస్, ఎల్లయ్య, బిచ్చు, బొమ్మ వెంకటేశ్వర్లు, సుతారపు వెంకటనారాయణ, ప్రేమ్‌చంద్, రంజిత్, నవీన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి భవిష్యత్తుపై ఆలోచన చేయాలి

కురవి, మార్చి29, ప్రభాతవార్త



విద్యార్థులు భవిష్యత్తుపై ఆలోచించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరగలరని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిసిఎస్ శర్మ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పదోవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థిదశలో ఇంటర్మీడియేట్ కీలకదశ అని విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుతూ తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, అనిల్, రవి, మంగీలాల్, రమేష్, ధర్మ, కరంచంద్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు





***దమ్మపేట, మార్చి 29 ప్రభాతవార్త:***
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను బుధవారం దమ్మపేట మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, ఎండి వలీపాషా, నందమూరి నాగు, ఎర్రప్ప, రాయల సూరిబాబు, పారుపల్లి భద్రం, కృష్ణమూర్తి, చందా సుబ్బారావు, భోగి సత్యం, నాయుడు సుబ్బారావు, ఊకే కుమారి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టిఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చెన్నారావు, వట్టి రమేష్, తుమ్మ శేషుబాబు, ఎర్ర వసంతం తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం పై ర్యాలీ, ఎగ్జిబిషన్





***కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :***
ఆరోగ్యంగా ఉండేందుకు రక్తహీనతను నివారించేందుకు మహిళలు, తల్లులు, గర్భిణీలు, పిల్లలు పోషకాహారంను తీసుకోవడం తప్పనిసరి అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ అన్నారు. సెర్ప్ కార్యాలయంలో ఎస్‌హెచ్‌జి గ్రూప్ మెంబర్స్‌కి మిల్లెట్స్, పోషకాహారంపై బుధవారం అవగాహన నిర్వహించారు. తొలుత హ్యాండ్ వాష్, ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి పంచాయితీలోని అంగన్వాడీ టీచర్స్‌లు డి.వసంత, ఎస్.సత్యవతి, వై.జ్ఞానమ్మ, ఏ.నిర్మల, ఏఎన్ఎం ఉష, ఆశా కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 31న కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజన సభ

***కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:***
కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణంలో ఈ నెల 31న ఉదయం 10:30గంటలకు మహాజన సభ నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, కార్యదర్శి గాదె నాగయ్యలు బుధవారం తెలిపారు. ఈ మహాజన సభా సమావేశంలో ఏప్రిల్ 1, 2022 నుండి మార్చి 29, 2023వరకు జమ, ఖర్చులను ఆమోదించుట, గత సంవత్సరం చేసిన పర్పతేతర వ్యాపారం, 3శాతం వడ్డీ రాయితీ, 2020-21వ సంవత్సరం సభ్యుల ఖాతాకు జమ, అంచనా బడ్జెట్ ఆమోదించడం జరుగుతుందన్నారు. సభ్యులు పాల్గొని ఈ మహాజన సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## రేపు దివ్యాంగులకు బస్‌పాస్ మేళ



***అశ్వారావుపేట రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:***
రేపు అనగా 31వ తేదీ శుక్రవారం రోజున అశ్వారావుపేట బస్టాండ్ ప్రాంగణంలో దివ్యాంగులకు బస్‌పాస్ మేళ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉదయం జరిగే ఈ బస్‌పాస్ మేళకు అర్హులైన దివ్యాంగులందరూ సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్ ఫోటో తీసుకొని రావాలని కోరారు. కాగా బస్‌పాస్ తీసుకునేందుకు రూ.50చెల్లించాల్సి ఉండగా ఆ భారం దివ్యాంగులపై పడకుండా ఉండేందుకు గాను 200ల మందికి గాను రూ.10వేలను పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ కునాదరాజు సోమరాజు పేట కంట్రోలర్ నార్లపాటి సునీతకు అందజేశారు.

## చిరు స్వరాలు పుస్తక ఆవిష్కరణ



***దమ్మపేట, మార్చి 29 ప్రభాతవార్త:***
మండల పరిధిలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిరు స్వరాలు, నాగుపల్లి కథ దివ్వెలు అనే పుస్తకాలను ఆవిష్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలలచే రాయించిన చిరు స్వరాలు అనే పాటల పుస్తకాన్ని, నాగుపల్లి విద్యార్థులచే నాగుపల్లి కథ దివ్వెలు, నాగుపల్లి కవిత మువ్వలు అనే పుస్తకాన్ని పాఠలు, కథల రూపంలో రూపొందించారు. ఈ



కార్యక్రమంలో ఎంఇఓ లక్ష్మి మాట్లాడుతూ ఇంతమంది కవుల మధ్య మాట్లాడే అదృష్టం రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి తెలుగు భాషా పాండిత్యాన్ని పుస్తక రూపంలో, పాటల రూపంలో అందజేసిన ఉరిమళ్ళ సునందను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతీస్కూల్‌లో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తెలుగుభాషపై శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. అనంతరం పలువురిని సభలో సత్కరించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ఎల్ శ్రీనివాసరావు, టి ఉపేందర్, ఎస్ పార్థసారథి, కె శ్రీనివాసరావు, ఎస్‌కె మెహబూబ భాష, కోటేశ్వరావు, మధు తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



***అశ్వారావుపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త:***
విఓఎలకు కనీస వేతనం రూ.26వేల రూపాయలు ఇవ్వాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో జరిగిన సమావేశంలో విఓఎలు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ క్రమంలో విఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని, విఓఎలతో ఆన్‌లైన్ పనులు చేయించకూడదని, అర్హులైన వారిని సిసిలుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌కె షాహీన్, కె శివకుమారి, జి బేబి, కృష్ణకుమారి, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.




## 2న పొంగులేటి క్యాంప్ కార్యాలయం ప్రారంభం



***దమ్మపేట రూరల్ ,మార్చి29 ప్రభాతవార్త :***
ఏప్రియల్ 2వతేదీన పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించడానికి నియోజకవర్గ పొంగులేటి నాయకులు జారె ఆదినారాయణ గురువారం కార్యకర్తలతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా విచ్చేయుచున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేత పట్టణంలో నియోజకవర్గ క్యాంపు కార్యాలయాన్ని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పొంగులేటి అభిమానులు కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని జారే కోరారు. సమావేశంలో సీనియర్ నాయకులు జూపల్లి ఉపేంద్రబాబు, యువనాయకులు చామర్తి గోపిశాస్త్రి, చిన్నశెట్టి యుగంధర్, సాయిల నర్సింహారావు, పర్వతనేని ప్రసాద్, ఈశ్వర్ విలాస్ ప్రతాప్, పాషా, వెంకట్రావు, యంపిటిసి శ్రీనివాస్, తాటి సూరిబాబు, ఈశ్వరప్రగడ నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

## పేటలో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం



***అశ్వారావుపేట రూరల్, మార్చి 29 ప్రభాతవార్త:***
మండల కేంద్రం అశ్వారావుపేటలో బుధవారం తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలపాటి రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు



***దమ్మపేట, మార్చి 29 ప్రభాతవార్త:***
పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని దిబ్బగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీకు సామూహిక సీమంతపు వేడుకను ఘనంగా నిర్వహించారు. బుధవారం కేంద్రంలో సాంప్రదాయబద్ధంగా సీమంతపు కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా వారికి మల్కారం సర్పంచ్ రూప్‌సిగ్ గర్భిణీలకు బహుమతులు అందజేశారు. అనంతరం చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి, సర్పంచ్ పోతురాజు, ఎంపిటిసి నాయుడు శ్రీను, ఉపాధ్యాయుడు జోగయ్య, సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

## -పర్యవేక్షణ కొరవడిన విద్యాశాఖ-గంట ఆలస్యంగా ఉపాధ్యాయుడి రాక



కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 29
ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణను మండల విద్యాశాఖ పూర్తిగా విస్మరించినట్లుగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల రాకపోకలు, బోధన అంశాలపై గతంలో విద్యాశాఖ అధికారులు తరచుగా పాఠశాలలను సందర్శించి సలహాలు, సూచనలు ఇచ్చేవారు. నేడు మండల విద్యాశాఖ సంవత్సరంలో కనీసం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించటం లేదనేది సర్వత్రా వినపడుతుంది. మండలంలో ప్రభుత్వ పాఠశాల లకు ఉపాధ్యాయులు ఆలస్యంగా వస్తున్నా పట్టించుకునే వారే లేకపోవడంతో పాఠశాలల నిర్వహణ తీరు అధ్వాన్నంగా మారి ఒదనటానికి గుంపెల్లగూడెం యుపిఎస్ పాఠశాలను చూస్తే అర్ధమౌతుంది. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క పూట బళ్ల నిర్వహిస్తున్నారు ఉదయం 7.50 గంటలకు రావాల్సిన ఉపాధ్యాయులు గంట ఆలస్యంగా వస్తే దానర్ధం ఏంటో ఆ సిబ్బందికే తెలియాలి. గుంపెల్లగూడెం పాఠశాలలో 39 మంది విద్యార్థులు చదువుతున్నారు 1 నుండి 7 తరగతులు నిర్వహిస్తున్నాయి. బుధవారం ఉదయం 8.25 గంటల వరకు ఏ ఉపాధ్యాయుడు రాకపోవడంతో విద్యార్థులే ప్రార్ధన నిర్వహించుకుంటున్న క్రమంలో హరీష్ అనే ఉపాధ్యాయుడు రావడం విశేషం. ముందుగా వచ్చిన విద్యార్థులు ఏడున్నర గంటలకే పాఠశాలకు వచ్చారు ఉపాధ్యాయుల సమయ పాలన విషయమై హరీష్ అనే ఉపాధ్యాయుడిని అడగ్గా హెచ్ ఎం,మరో టీచర్ సెలవు పెట్టినట్లు తెలిపారు. ఇదే పరిస్థితి మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆలస్యంగా వస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సమయ పాలన పాటించి

# మంచి వ్యక్తిత్వం భవిష్యత్‌కు పునాది



కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 29
విద్యార్థులు మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటే తమ భవిష్యత్‌కు పునాదిలా ఉపయోగపడుతుందని ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వ్యక్తులే మంచి మెరిట్ సాధిస్తూ ఉన్నత పదవులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రవేటు పాఠశాలలకు దీటుగా నేడు విద్యాబోధన జరుగుతున్నా కొందరు కార్పోరేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపడం విచారకరమన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యాప్రమాణాలు పెంపొందించే దిశగా ఉండాలని సూచించారు. పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు పట్టించుకోకపోవడంతోనే పలు సమస్యలు ఉత్పన్నమౌతున్నాయన్నారు విద్యార్థులు పట్టుదల,కృషితో జీవితంలో రాణించాలన్నారు పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో కీలకమైనదని సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదవాలన్నారు పరీక్షలు సమీపిస్తున్న వేళ ఆందోళనకు గురికాకుండా ప్రణాళికాయుతంగా చదివితే ఫలితం లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సుస్వాగతగీతం ఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎం సింహాచలం, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, ప్రధానోపాధ్యాయులు పవన్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీదేవి, రవికుమార్, శిరీష, జువేదా, రామారావు, నాగలక్ష్మి, పుష్పలత, లకుపతి, వేణుగోపాలాచారి, సునీత,సరోజిని, శ్రీలక్ష్మీ,సుధారాణి, కృష్ణకళ పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ



కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 29
సింగరేణి మండలం వెంకటియాతండాకు చెందిన బిఆర్ఎస్‌నాయకులు గుగులోతు భాస్కర్‌నాయక్ మృతి చెందగా బుధవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు భాస్కర్ పిల్లలకు తాతగా ఎప్పుడూ అండగా ఉంటానని భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో ఉండేలా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సుజాత బన్సీలాల్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, అడ్డగోడ అయిలయ్య, జూమ్లా, ఎర్రబెల్లి రఘు, బాలు నాయక్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎంఎల్ఏ



కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 29
సింగరేణి మండలం వెంకటియాతండాకు చెందిన సీనియర్ బిఆర్ఎస్ నేత గుగులోతు కరణ్‌సింగ్‌ను బుధవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఇంటివద్దనే ఉంటున్న కరణ్‌సింగ్ ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సుజాత బన్సీలాల్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, అడ్డగోడ అయిలయ్య, జూమ్లా, ఎర్రబెల్లి రఘు, బాలు నాయక్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు రామ్మూర్తి నాయక్ పరామర్శ



కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 29
సింగరేణి మండలం బాగ్యనగర్ తండాకు చెందిన ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో క్షతగాత్రులను బుధవారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, పిసిసి సభ్యులు దారావత్‌రామ్మూర్తినాయక్ పరామర్శించి ఆర్ధిక సహాయం అందజేసారు. బాధితులకు అండగా ఉంటామని ధైర్యం కోల్పోవద్దని భరోసా కల్పించారు. మంగళవారం సాయంత్రం జరిగిన ట్రాక్టర్ బోల్తా ఘటనలో పలువురికి గాయాలు కాగా ఆరుగురికి ఖమ్మం ప్రవేటు ఆసుపత్రిలో వైద్యచికిత్స నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, బాబూనాయక్, కిష్టయ్య తారాచంద్, నెహ్రూ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో ఘనంగా వార్షికోత్సవం

వైరా, మార్చి29,(ప్రభాతవార్త):
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరంలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం, పాఠశాల వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. వీడ్కోలు ఉత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు తగు సూచనలను ఇవ్వడం జరిగింది. విద్యార్థులు కూడా పాఠశాలలో తమ అనుభవాలు గుర్తు చేసుకుంటూ రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తామన్నారు. పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించుకోడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎస్ఎంసి చైర్మన్ కోటిరెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్, పంచాయతీ సెక్రటరీ నాగశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులచే పాటలు, నృత్య ప్రదర్శనలు, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

## గ్రామాల్లో పోషణ లోపాన్ని నివారించాలి



వైరా, మార్చి29,(ప్రభాతవార్త):
గ్రామాల్లో పోషణ లోపాన్ని నివారించేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ బట్టా పెద్ద భద్రయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాటిపూడి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పూర్వం ప్రజలు చిరుధాన్యాలు ఎక్కువగా తినేవారని, అలాంటి వారు ఇప్పటికీ ఎలాంటి జబ్బులు బారిన పడకుండా ఉన్నారని తెలియజేసి చిరుధాన్యాలు ప్రాముఖ్యత ప్రజలకు వివరించారు. పోషణ మాసోత్సవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సూపర్‌వైజర్ పి.మాలతి అందరితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రాధమిక ఆరోగ్య సిబ్బంది పిల్లలకు హెచ్‌బీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణు, గ్రామదీపికలు రమణ, తేజశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, శారద, అరుణ, ఆశాలు రూన్ని, విజయలక్ష్మి, ఆయాలు, పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



వైరా, మార్చి29,(ప్రభాతవార్త):
వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కోనూరు రామకృష్ణ కూతురి వివాహం ఈ నెల18వ తేదీన ఏన్కూరులో జరిగింది. ఆ వివాహ కార్యక్రమానికి హాజరుకానందున బుధవారం ఏన్కూరు మండలం తూతకలింగన్నపేట వెళ్లిన బానోతు మదన్‌లాల్ నూతన దంపతులు అయిన చంద్రశేఖర్, మమతలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## కుక్కల దాడిలో వృద్ధురాలికి గాయాలు

కారేపల్లి, (ప్రభాతవార్త), మార్చి 29



సింగరేణి మండలం విశ్వనాధపల్లిలో బుధవారం ఉదయం చిప్పలమల్ల నారమ్మపై వీధి కుక్కలు దాడి చేయగా కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. తన పనుల నిమిత్తం రోడ్డుపైకి వచ్చిన నారమ్మను మూడు కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు గ్రామంలో వీధి కుక్కలు అధికంగా సంచరిస్తున్నాయని వాటిని నిర్మూలించి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తల్లాడలో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



*తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో టిడిపి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి స్థూపం వద్ద టిడిపి జెండాను మండల పార్టీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర్లు ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కలకొడిమ సొసైటి చైర్మన్ దిరిశాల నరసింహారావుతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సరికొండ శ్రీనివాసరాజు, రావూరి రవిప్రసాద్, కొమ్మినేని సత్యనారాయణ, కొమ్మినేని రాము, కొమ్మినేని నరసింహారావు, భాస్కరరావు, గొడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణి



*తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త*

ఆర్టిసి సంస్థ రాయితీలపై ఇస్తున్న బస్‌పాస్‌లను మండల పరిధిలోని గోపాలపేట ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బుధవారం వంద మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు తాళ్ళూరు శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు తాళ్ళూరి దర్గయ్య తండ్రి రాములు సోదరుడు అయిన తాళ్ళూరు పుల్లయ్య జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు, ఉప సర్పంచ్ చల్లగుండ్ల కృష్ణయ్య, గ్రామ పెద్దలు కూచిపూడి వెంకటయ్య, కూచిపూడి గోపాలరావు, అంగన్‌వాడీ టీచర్ సావిత్రి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భూక్య వర్మ, పంచాయితీ సెక్రటరి పవన్‌కుమార్, టీచర్ ఎస్‌కె. నజీమా, వికలాంగులు కోన కృష్ణయ్య, తుళ్ళూరు వెంకటయ్య పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



*తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముద్దునూరు గ్రామపంచాయితీలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు జట్పీటిసి దిరిశాల ప్రమీల బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో మంజూరైన నిధులతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ అశోక్, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసూరావు, వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కట్టమూడి శ్రీనివాసరావు, నాయకులు ఇనపనూరి అంబేద్కర్, బుజ్జి, జాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి,మార్చి 29, ప్రభాతవార్త:*



సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి పండుగ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ వ్యాప్తంగా ప్రజలందరూ జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ శ్రీరామ నవమి అని తెలుగు వారి వాకిళ్లన్నీ కలకళలాడుతూ ఉంటాయని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో, సుఖ షంతోషాలతో ఆర్థికంగా కలిసి రావాలని ఆకాక్షించారు. లోక కళ్యాణం కోసం రాములవారు మానవ రూపంలో జన్మించి ఆయన జీవితం మానవాళికి ఆదర్శప్రాయంగా ఉండేలా జీవించారని తెలిపారు. రామయ్యతండ్రి తల్లిదండ్రుల పట్ల, తమ్ముళ్లతో, భార్య పట్ల ప్రేమాభినామాలతో ఉన్నారని తెలిపారు. శ్రీ సీతారమచంద్రస్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అడవిమల్లేలలో పోషణ పక్షోత్సవాలు



*పెనుబల్లి, మార్చి 29, ప్రభాతవార్త*

పోషణ పక్షోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మండల పరిధిలోని లంకపల్లి సెక్టార్ అడవిమల్లేల గ్రామంలో పోషణ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిజ జీవితంలో చిరు ధాన్యాలు, తృణ ధాన్యాలు, పప్పు ధాన్యాలు ప్రాముఖ్యత, ఆవశ్యకతను ఏసిడిపిఓ మెహరున్నీసాబేగం వివరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి లంకాసాగర్ డాక్టర్ కిరణ్, సూపర్‌వైజర్ లక్ష్మీకాంతం, మహాలక్ష్మి, టీచర్లు రాణి, మాధవి, సత్యవతి, క్రాంతి, విజయకుమారి, ఆయాలు, కళ్యాణి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్త యశోద తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త*

కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 15 నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00 వరకు ఈ పరీక్షలు జరిగాయని ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అన్ని సౌకర్యాలతో జరిగినట్లు ముఖ్య పర్యవేక్షకులు అతహర్ అలీ తెలిపారు. డిపార్ట్‌మెంట్ అధికారిగా నరేందర్, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాలు, సెక్యూరిటి, పోలీస్ సిబ్బంది, సిట్టింగ్ స్క్వాడ్ మొత్తం 25 మంది పాల్గొన్నట్లు తెలిపారు. మౌలిక వసతులు కల్పించడంతో పాటు కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేసి ఉన్నాయని, 144 సెక్షన్ అమల్లో ఉంచినట్లు తెలిపారు.

## మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి,మార్చి 29, ప్రభాతవార్త:*



సత్తుపల్లి నియోజకవర్గంలో పలు రోడ్ల నిర్మాణాలు మరియు పలు అభివృద్ధి పనుల విషయమై రాష్ట్ర రోడ్లు మరియు భవనాలశాఖ మాత్యులు వేముల ప్రశాంత్‌రెడ్డిని సత్తుపల్లి నియోకవర్గ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులలో భాగంగా సత్తుపల్లి నుండి మర్లపాడు వయా సధాశివునిపాలెం భీమవరం మీదుగా డబుల్ లైన్ బి.టి రోడ్డు, కొండ్రు పాడు నుంచి లంకసాగర్ వరకు బీటి రోడ్డు, నూతనకల్ నుంచి గూడూరు మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టాలని కోరుతూ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని వినతిపత్రం ద్వారా కోరారు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవ ఏర్పాట్లు

*మహబూబాబాద్, మార్చి29, ప్రభాతవార్త*

నేడు పట్టణంలోని గాంధీపార్కు వద్ద జరుగబోయే శ్రీరామనవమి ఉత్సవ ఏర్పాట్లను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బుధవారం పరిశీలించారు. శ్రీరామనవమి ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్‌గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్‌వారికి, పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు.





## చిరు ధాన్యాలపై అవగాహన



*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామపంచాయితీ పరిధలోగల వీరబ్రహ్మేంద్రనగర్ మినీ అంగన్‌వాడీ కేంద్రంనందు బుధవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక బృందం పాల్గొని చిరు ధాన్యాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాల వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ భూక్య లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ కె. సరస్వతి, ఎస్. పద్మజ, ఎఎన్ఎం నిర్మల, ఎస్‌హెచ్‌జి స్త్రీలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## నేడు పుల్లయ్య బంజర్‌లో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం



*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త*

శ్రీరామ నవమిని పురస్కరించుకుని కల్లూరు మండలంలోని రామాలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నేడు జరగబోయే శ్రీ సీతారామ కళ్యాణానికి ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్ళను ఏర్పాటు చేసుకున్నారు. ఆలయాలను రంగు రంగులతో ముస్తాబు చేశారు. మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం నందు శ్రీ శోభకృత్‌నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి గురువారం ఉదయం. గం. 12.05 నిమిషాలకు పునర్వసు నక్షత్రయుక్త అభిజిత్ లగ్నమునందు అర్చక స్వాములు యలమంచి కృష్ణమూర్తి, పాకాల రాధాకృష్ణమూర్తి, శ్రీ నల్లాని చక్రవర్తుల శ్రీనివాస్ అయ్యంగార్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మాడిశెట్టి దుర్గా ప్రసాద్ తెలిపారు. కావున భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## కాపు సారా కాస్తున్న ఇద్దరు మహిళల అరెస్ట్



*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని ఎర్ర బంజర్, కొత్త బోడిమెల్ల గ్రామాలలో కాపు సారా కాస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాం ప్రసాద్, ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. సిబ్బందితో బుధవారం గ్రామాలలో దాడులు నిర్వహించి కాపు సారా కాస్తున్న, అమ్ముతున్న ఇద్దరు మహిళలను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాపు సారా కాస్తే అరెస్టు చేసి జైలుకు పంపుతామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

# భక్తరామదాసును బ్రోచేవారెవ్వరో...

## -భక్తరామదాసు పట్ల భద్రాద్రి వివక్షత -భక్తరామదాసు కళాపీఠం ఏర్పాటు చేయాలి
## -హామీలు విస్మరించిన భద్రాద్రి దేవస్థానం -కనికరం లేని భద్రాద్రి దేవస్థానం

*నేలకొండపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త):* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు అయిన భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లిలోని రామదాసు ధ్యాన మందిరం తగిన ఆదరణలేక



కళాహీనమవుతోంది. మరో పర్ణశాల స్థాయిలో ఇక్కడి రామదాసు ధ్యాన మందిరంను అభివృద్ధి చేస్తామని గత 2000 సంవత్సరంలో ఇక్కడి రామదాసు ధ్యాన మందిరంను 'దత్తత' స్వీకారం చేసుకున్న సందర్భంగా భద్రాద్రి దేవాలయ ట్రస్ట్ బోర్డు పాలక మండలి వారు చేసిన వాగ్దానాలు అన్ని నీటి మూటలుగానే మిగిలిపోయాయి. భక్తరామదాసు ధ్యాన మందిరంలో జరిగే శ్రీరామనవమి కళ్యాణంకు ప్రతి ఏడాది అధికంగా నిధులు కేటాయిస్తామని గొప్పలు పలికిన భద్రాద్రి దేవాలయం వారు గురువారం ఇక్కడ జరిగే శ్రీసీతారాములు కళ్యాణానికి కేవలం రూ.40వేలు నగదు, ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు, ప్రసాదాలు మొక్కుబడిగా పంపించి చేతులు దులుపుకున్నారు. నేలకొండపల్లిలోని రామదాసు జన్మస్థలం పట్ల భద్రాద్రి దేవస్థానం వారికి ఉన్న నిర్లక్ష్యానికి ఇదొక మచ్చు తునక. స్థానిక భక్తులు ఇచ్చిన విరాళాలతోనే ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరంలో ఇప్పటి వరకు కార్యక్రమాలు జరుగుతుండటం గమనార్హం. 'నను బ్రోవమని రామయ్యతో నీవైనా చెప్పవే సీతమ్మతల్లీ' అంటూ మొరపెట్టుకున్న భక్తరామదాసు హృదయ విదారక దయనీయ దుస్థితి నేడు ఇక్కడి రామదాసు ధ్యాన మందిరంలో మనకుప్రత్యక్షంగా సాక్షాత్కారమిస్తోంది. భద్రాద్రి రాముని కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ఖైదు జీవితాన్ని అనుభవించిన భక్తరామదాసు జన్మస్థలంలోని ధ్యాన మందిరాన్ని భద్రాచలం దేవస్థానం వారు విస్మరించటం అత్యంత దారుణం. భక్తరామదాసు జన్మస్థలం ప్రాంతానికి చెందిన ఒకరికి భద్రాద్రి దేవాలయ ట్రస్ట్ బోర్డులో డైరక్టర్గా నియమించే ఆనవాయితీ ఉందేది. ఆఆనవాయితీని కూడా రాష్ట్ర ప్రభుత్వం, భద్రాద్రి ట్రస్ట్ బోర్డు బుట్ట ధాఖలు చేసారు. వాగ్గేయకారుల త్రయంలో ఒకరైన తేటతెలుగు, భక్తిగేయాలు పాడిన వాగ్గేయకారుడైన రామదాసు పేరిట భక్తరామదాసు కళాపీఠం ఇక్కడ ఏర్పాటు చేసి వాగ్గేయకారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఈ ప్రాంత ప్రజలు, భక్తులు ఎన్నో ఏళ్ళుగా విన్నవించుకుంటున్నా పట్టించుకున్న వారు కరువైనారు. ముక్కోటి పర్వదినానికి పదిరోజుల పాటు జరిగే వాగ్గేయకారోత్సవాలలో ఒక రోజును ఇక్కడి రామదాసు ధ్యాన



మందిరంలో జరపుతామని హామీ ఇచ్చిన భద్రాద్రి దేవాలయ పాలకవర్గం వారు ఆఊసే ఎత్తటం లేదు. నేలకొండపల్లి గ్రామం వెలుపల గల కట్లమ్మచెరువుకు సమీపంలో దాదాపు రెండు లక్షల రూపాయల వ్యయంతో భద్రాద్రి దేవస్థానం ట్రస్ట్ బోర్డు వారు భక్తరామదాసు పేరిట నిర్మించతల పెట్టిన మహాద్వారం (ఆర్చీ) నిర్మాణం కేవలం శంఖుస్థాపనకే పరిమితమైంది. బదలీ అయి వెళ్ళిన భద్రాద్రి దేవాలయం అప్పటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్ ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరంలో చేపట్టిన అభివృద్ధి ఆయన బదిలీతోనే నిల్చిపోవటం గమనార్హం. భద్రాచలం శ్రీరామనవమి కళ్యాణోత్సవ వేడుకలకు భద్రాచలం వచ్చే ప్రతి భక్తుడు పర్ణశాలకు వెళ్ళే విధంగా ఆర్టీసి బస్‌లను ఏవిధంగా ఏర్పాటు చేసారో అదే, విధంగా భక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లిలోని రామదాసు ధ్యాన మందిరంను భక్తులు దర్శించుకునేందుకు గాను భద్రాద్రి నుంచి నేలకొండపల్లికి ఆర్‌టిసి బస్ సౌకర్యం



కల్పిస్తామని భద్రాద్రి దేవాలయ ట్రస్ట్ బోర్డు వారు చేసిన హామీలు కేవలం వాగ్దానాలుగానే మిగిలిపోయాయి. ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరంకు ఆదాయం లేదు, భద్రాద్రి దేవాలయం వారి ఆదరణ కూడా కొరవడింది. భద్రాచలంలోని స్వామి వారి దేవాలయంకు వచ్చే ఆదాయంలో ఒక్క శాతం కూడా ఇక్కడి ధ్యాన మందిరం అభివృద్ధికి ఖర్చు చేయట ం లేదు. భద్రాద్రి దేవస్థానం అధికారులు గొప్ప కోసం ఇక్కడి ధ్యాన మందిరంను 'దత్తత' తీసుకున్నప్పటికి అందిస్తున్న సహకారం



శూన్యమనే చెప్పాలి. 'ఏ తీరుగ నను దయ చూచెదవ ఇన వంశోత్తమ రామా' అంటూ విలపించిన భక్తరామదాసును 'చెర' నుండి శ్రీరాముడు లక్ష్మణ సమేతుడై వచ్చి విడిపించాడు. మరి నేడు అతి దయనీయ స్థితిలో ఉన్న భక్తరామదాసు ధ్యాన మందిరాన్ని బ్రోచేవారెవ్వరో...




## ఘనంగా టీడీపీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



*తిరుమలాయపాలెం, మార్చి 29 (ప్రభాతవార్త):* మండల పరిధిలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు, కాకరవాయితో పాటు మరికొన్ని గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిండిప్రోలు గ్రామ సర్పంచ్ నామ ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయే మహామనిషి నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆయన పేద ప్రజల కోసం చేసిన సేవలు మరువలేనివని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లీడి నాగేశ్వరరావు, మద్దినేని కిరణ్, యడ్లపల్లి కార్తీక్, సత్యం, మధుసూదన్, మండలి వీరయ్య, నన్నక విశ్వేశ్వరరావు, యాకూబ్, లింగంపల్లి రాములు, ఉప్పలయ్య, యాకాంబరం, వెంకన్న, శ్రీనివాస్, రంగయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తేవాలి



*నేలకొండపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త):* తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తీసుకురావాలని నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు పిలుపు నిచ్చారు. ఇందు కోసం టిడిపి శ్రేణులు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్బావ దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్బావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జండాను మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు ఎగురవేసారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లమాసు మల్లయ్య, మండల టిడిపి నాయకులు తీగ వెంకటేశ్వర్లు, గోగినేని వెంకట సీతారామారావు, వీసం శ్రీనివాసరావు, కుక్కల ఆనందరావు, మస్తాన్, రావెళ్ళ వెంకటేశ్వరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*వైరా, మార్చి29,(ప్రభాతవార్త):* వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పట్టణ పార్టీ ఆధ్వరనయంలో ఘనంగా జరిగాయి. వైరా పార్టీ కార్యాలయంలో జెండా



ఎగరవేసి అనంతరం పట్టణంలో ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. పార్టీ ఆఫీస్ నందు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ప్రకటించి రోజున 41వ సంవత్సరం పూర్తై 42వ సంవత్సరంలో అడుగుపెట్టడం జరిగిందని అన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దశదిశల వ్యాపింపజేసిన ఘనత అన్న ఎన్టీఆర్ అని అన్నారు. నందమూరికి నాయకులు , కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సురేందర్, కార్యదర్శులు పరసా రామకృష్ణ, తెలుగు యువత మండల అధ్యక్షులు అయ్యప్పచౌదరి, పట్టణనాయకులు మెదరమెట్ల పూర్ణచంద్రరావు, వెంకటేశ్వరరావు, చావా కాంతారావు, దాసు , పుల్లయ్య, రమేష్, సత్యం, శ్రీను, హరి , రమేష్, భాస్కరరావు, మండవపు మధుసూదనరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో 10వ,తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



*కామేపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోల్‌ను ఘనంగా నిర్వహించారు.సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తితో ఎంతో మందికి విద్య నేర్పినటువంటి గురువు ఉమ్మడి గోపాలకృష్ణ, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాతే శ్రీనుయాదవ్‌లు అన్నారు.అనంతరం 15మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు.ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తున్న బత్తిని శ్రీనివాస్,గోపాలకృష్ణ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

*కామేపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త):* బర్గగూడెంలో టీఎస్‌టీటీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోత్ ఈరునాయక్ ఆధ్వర్యంలో పొన్నేకల్ ఉన్నత పాఠశాలలో 10వ, తరగతి చదువుతున్న 31మంది విద్యార్థులకు బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్, పెన్సిల్‌లను అందజేశారు. విద్యార్థులు మంచి ఉత్తీర్ణతతో పాసై పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతిసుధ, రమేష్, హనుమ, వీరన్న, బాబు, సీతారాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ

*ఖమ్మం కార్పొరేషన్, మార్చి 29 ప్రభాతవార్త:*



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలందరికీ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణోత్సవ వేడుకలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించిన రీతిలో మనం కూడా రామున్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని వర్గాల్లో ఆనందాలు, సంతోషాలు విరాజిల్లుతున్నాయని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## భద్రాద్రి జల ప్రసాదంను ప్రారంభించిన మంత్రి ఇంద్రకిరణ్‌రెడ్డి

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో దివీస్ ల్యాబొరేటరీస్ లిమిటేట్ ఆధ్వర్యంలో భద్రాద్రి జల ప్రసాదం పేరుతో ఏర్పాటు చేసిన ఉచిత మంచి నీటి 6 ప్లాంట్‌లను దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. దివిస్ లాబొరేటరీస్ వారు సుమారు 6కోట్ల 34లక్షలతో తెలంగాణలోని ప్రముఖ ఆలయాల్లో 37 మంచి నీటి ప్లాంట్‌లను ఏర్పాటు చేశారని, ఒక యాదాద్రిలోనే 17 ప్లాంట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దివిస్ లాబొరేటరీస్ వారికి భగవంతుడి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాల్లో దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, ఆలయ ఈవో రమాదేవి, దివిస్ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సబ్‌రిజిస్ట్రార్‌కు మెమో...

**- 'వార్తా' కథనానికి స్పందన**

**- కొనసాగుతున్న విజిలెన్స్ విచారణ**

*భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సాక్షిగా అవినీతి అక్రమాలు, గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ నిషేదిత సర్వే నంబర్లతో పాటు 1/70 యాక్టు పరిధిలోని భూములకు రిజిస్ట్రేషన్లు చేస్తున్న వ్యవహారాన్ని 'వార్తా' దినపత్రిక బట్టబయలు చేసింది. వార్తా పత్రికలో వస్తున్న వరుస కథనాలకు అధికారులు స్పందించారు. ఎట్టకేలకు కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్‌కు బుధవారం మెమో జారీ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ రవి ఈ మేరకు మెమో జారిచేసినట్లు వెల్లడించారు. వార్తా పేపర్‌లో వచ్చిన కథనానికి స్పందించి మెమో జారీ చేయడం జరిగిందని, అయితే సదరు సబ్ రిజిస్ట్రార్ తొందరగా రిపోర్టు ఇవ్వాలని చెప్పారు. ఈ విషయంలో ఆయన ఇచ్చిన నివేదిక ఆధారంగా నిజనిర్ధారణ చేస్తామని, అనంతరం ఒక ఎంక్వైరీ అధికారిని నియమిస్తారని, ఆ విచారణలో వార్తా పేపర్‌లో వచ్చిన సర్వే నంబర్లలో అవినీతి, అక్రమాలు, లంచం తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసినట్లు తేలితే సదరు అధికారిపై చర్యలు తప్పవన్నారు. అయితే బదిలీలు అనేది సహజంగా అందరికీ ఒకేసారి జరుగుతుందని చెప్పారు. దీంతోపాటు గత రెండు రోజులుగా సదరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ఇంటిలిజెన్స్ విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

*ఖమ్మం, మార్చి 29 ప్రభాతవార్త:*



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ కార్యదర్శి వాకాటి అరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు, విదాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 90 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారని, దాదాపు 2 వేల 600 పైగా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 10వ తరగతి పరీక్షలో గతంలో ఉన్న 11 పేపర్లను ప్రస్తుతం 6 పేపర్లుగా కుదించామని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తప్పనిసరిగా ఏఎన్ఎం అందుబాటులో ఉండాలన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలన్నారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్షా హాల్లో త్రాగునీరు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని లన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లకూడదన్నారు. సమావేశంలో పాల్గొన్న విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ.. పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, వివిధశాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష ఉదయం 9:30 నిముషముల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్స్, సైన్స్ పరీక్షలు 9:30 నుంచి 12:50 వరకు జరుగుతుందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం రెవెన్యూ అధికారిణి శిరీష మాట్లాడుతూ.. ఖమ్మంజిలాల్లలో 16,873 మంది పదవ తరగతి విద్యార్థులు, 443 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 103 కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు అప్పగించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. మాలతి, ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, పోస్టల్, విద్యుత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పర్ణశాలలో సీతారాముల కళ్యాణం

**-భక్తులు కళ్యాణాన్ని వీక్షించేందుకు సుందరంగా ముస్తాబైన కళ్యాణ మండపం**

**-యాత్రికుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి**

**-తలంబ్రాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్‌లు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*





దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం కళ్యాణం నిర్వహించేందుకు దేవాలయ అధికారులు, మండల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాలయం ప్రక్కనే ఉన్న కళ్యాణ మండపం వద్ద ఉదయం 10 గంటల నుండి శ్రీసీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు వీలుగా కళ్యాణ మండపం వద్ద చలువ పందిళ్లను వేశారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున భద్రాచలం దేవాలయంలో ఏ విధంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారో .. అదే సుముహుర్తానికి పర్ణశాలలో కూడా స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అధిక సంఖ్యలో భక్తులు పర్ణశాలకు తరలిరానుండడంతో అందుకు తగ్గట్లుగా సౌకర్యాలను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్ త్రాగునీరు తదితర పనులను నిర్వహిస్తున్నారు. పర్ణశాల గ్రామంలోని 10 ప్రధాన కూడళ్ల వద్ద భక్తులకు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అలాగే సమీప గోదావరి నది వద్ద ప్రత్యేక స్నానం ఆచరించుటకు స్నానఘట్టాల వద్ద గోదావరి నదిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కంచెను నిర్మించారు. భక్తులకు స్వామి వారి దర్శనం చేసుకునేందుకు సులభతరంగా క్యూలైన్‌లను నిర్మించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, గ్రామపంచాయతీ సర్పంచ్ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ముమ్మర పరిచారు. దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులకు తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. భద్రాచలం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో పర్ణశాల బస్టాండ్ వద్ద కౌంటర్‌ను ఏర్పాటు చేసి భద్రాచలం పర్ణశాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి టిక్కెట్ ధరను రూ.60గా నిర్ణయించారు. అలాగే పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిభిరాలు ఏర్పాటు చేశారు. దివి స్వచ్ఛంద సంస్థ పర్ణశాలలోని సుమారు రూ.9లక్షల నిధులతో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి కోసం వాటర్ ప్లాంట్‌ను నిర్మించి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. పర్ణశాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేస్తున్నట్లు ఎంపీవో ముత్యాలరావు విలేకర్లకు తెలిపారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భద్రాచలం వచ్చిన భక్తులు పర్ణశాలకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విశ్రాంతి గదులు, శామియానాలు, త్రాగునీరు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బెల్లంపానకం పంపిణీ తదితర కార్యక్రమాలను పూర్తి చేసినట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి విలేకర్లకు తెలిపారు.